బాలోపద్రవముల నుండి రక్షణకు
డబుల్ బర్డ్ బ్రాండ్ టార్పాలిన్స్‌నే
ఎల్లప్పుడూ వాడండి.
మీ సమీప ఏజంట్సును లేదా
మాన్యుఫ్యాక్చరర్స్
నోబుల్ టార్పాలిన్ ఇండస్ట్రీస్
పోస్టుబాక్స్ నెం. 229, బాపుజీనగర్-577002ను సంప్రదించండి
ఫోన్స్: 4404, 3689, Telex: 0844 225

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO.

విజయవాడ నగర నికాసుల
విందులకు సుందర సదనం!
హోటల్ అనుపమ
★★ సాంకర్యాలతో
కాళేశ్వరరావు రోడ్, విజయవాడ సుబంధం
ఫోన్: 61224 (ఎంక్వైరీ)

ANDHRA PATRIKA- Regd. No. H/HD 281 - Licence d'to post Without prepayment - హైదరాబాదు - మంగళవారం - 18-12-1984 - సంపుటం 71 - సంచిక 254 - పుటలు - 8 వెల : 70 పైసలు ★ HYDERABAD EDITION

అసెంబ్లీ ఎన్నికలకు కాంగ్రెస్(ఐ) ఎప్పుడైనా సిద్ధమే: రాజీవ్ దీమా

కలకత్తా డిసెంబర్ 17

మధ్యంతర ఎన్నికల్లో కాంగ్రెస్ (ఐ) ఘన విజయం సాధించింది. ప్రతి పక్షాలు పూర్తి సిద్ధంగా వున్నాయని ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ సోమవారాలు రాత్రి ఇక్కడ విలేకరులతో పత్రికా గోష్ఠిలో చెప్పారు.

ఎన్నికల ప్రచారంలో దేశవ్యాప్తంగా తనకు ప్రజల నుంచి ఉత్సాహం పూరితమైన మద్దతు లభిస్తున్నదని ఆయన అన్నారు.

ఇదివరకు శ్రీ రాజీవ్‌గాంధీ ఈ పత్రికా గోష్ఠిగా దేశ, విదేశ సమస్యల గురించి ప్రస్తుత ఎన్నికల గురించి అనేక ప్రశ్నలకు సమాధానమిచ్చారు.

తొమ్మిది నెలల్లోపలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో మార్చి లేదా ఏప్రిల్ మాసాల్లో అసెంబ్లీలకు ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల కమీషన్ నిర్ణయించడం గురించి వ్యాఖ్యానించ వలసిందిగా కోరగా, ఎప్పుడైనా, ఇప్పుడయినా సరే ఎన్నికలకు తాము సిద్ధమేనని ఆయన అన్నారు.

అధికారానికివస్తే ఆయన ప్రభుత్వం ఏ అంశానికి ప్రాధాన్యం ఇస్తుందని ప్రశ్నించగా కాంతిభద్రతలు, ఆర్థిక రంగంలో అభివృద్ధికావలసినకింకపనులు, పనర్నిర్మాణమూ, విజ్ఞానశాస్త్రాల పాలన యంత్రాంగానికి ప్రాధాన్యత ఇస్తామని శ్రీ రాజీవ్‌గాంధీ చెప్పారు.

పంజాబ్, అస్సామ్ సమస్యలు ఎలా పరిష్కరించదలచుకున్నారు అని అడగ్గా తమకు కొన్ని ఆలోచనలు వున్నాయి. ఇంకా మిగిలి చెప్పడానికి ఇది సమయం కాదు" అని ఆయన అన్నారు

కాంగ్రెస్ (ఐ) ఘనవిజయం సాధిస్తే పశ్చిమ బెంగాల్‌లో వామపక్ష మధ్యతరగతి వర్గాన్ని అర్థరహిత చేసే అవకాశం గురించి విలేకరులు అడిగిన ప్రశ్నలకు ప్రధాని జవాబు చెప్పకుండా దాటవేశారు, వేచి చూడండి అని ఆయన అన్నారు.

భారతదేశంలో సర్వులు దాల గురించి పాకిస్తాన్ అధ్యక్షుడు చెప్పిన్న మాటలు సంతోషదాయకంగానే వున్నా, ఆయన అధికారాల దర్పణం ఇందుకు అనుగుణంగా లేదని ప్రధాని వ్యాఖ్యానించారు.

పాకిస్తాన్‌తో సంబంధాలు మెరుగు పర్చుకునేందుకు గల అవకాశాల గురించి ప్రశ్నించగా, భారతీయ విమానాల దారి మళ్ళింపు సంఘటన పందర్భంగా పాకిస్తాన్ వ్యవహరించిన తీరు, అణుబాంబుల తయారీ కార్యక్రమం భారతదేశానికి సంతోషదాయకంగా లేవని ఆయన చెప్పారు.

పాకిస్తాన్‌లోని నాన్‌కానోపాలకుల నిక్కు యాత్రికులు ఇటీవల వెళ్ళినప్పుడు అక్కడ జరిగిన సంఘటనలకు, శ్రీ జియా ఉల్‌హక్ మాటలకు పొంతనలేకుండా వుందని కూడ శ్రీ రాజీవ్ అన్నారు.

శ్రీలంకలో పరిస్థితి ప్రమాదకరంగా వున్నదని, అయితే త్వరలో అక్కడ జరగబోతున్న చర్చలద్వారా తమిళుల సమస్యకు రాజకీయ పరిష్కారం లభించగలదని ఆశిస్తున్నామని ఆయన చెప్పారు

భారత, శ్రీలంక సంబంధాల గురించి ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ కొన్ని సూచనలు ప్రాథమికంగా ఇరుదేశాల అధికారుల మధ్య ప్రాథమిక చర్చలు జరిగాయని దాదాపుల్లా కొంత పురోగతి వుంటుందని ఆశిస్తున్నారని ఆయన అన్నారు. శ్రీలంక ప్రభుత్వం ఇప్పటికే ఎంతో ఔదార్యయోగం జరిపింది అయితే ఇరవుందు అలా జరగదని భావిస్తున్నామని శ్రీ రాజీవ్‌గాంధీ అన్నారు.

బంగ్లాదేశ్ నుంచి అక్రమ వలసను నిరోధించాలని కేంద్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో వున్నదని ఆయన తెలిపారు. మన దేశంలో ఉన్నవారు అక్రమంగా భద్రతా మెరుగ్గా వున్నందున బంగ్లాదేశ్ నుంచి ప్రజల ప్రవాహం మన దేశంలోకి వస్తున్నారనే మాట నిజమేనని ఆయన అంగీకరించారు. సుదీర్ఘమైన సరిహద్దు పొడవునా ఈ వలస ఆపడం కష్టమని సరిహద్దురోజుల సరిహద్దు పొడవున్న ప్రాంతంలో కంచె. గోడలు నిర్మించే వరకూ పూర్తిగా ఆపలేమని ప్రధాని అన్నారు. అయితే దానిని అపితీరాలని ఆయన చెప్పారు.

సినిమా నటులకు ఎన్నికల్లో తమపార్టీ టికెట్లు ఇవ్వడాన్ని ఆయన సమర్థించారు. అన్నిరంగాలనుంచి దాదాపు 40 మంది ప్రముఖులకు తాము టికెట్లు ఇచ్చామని ఆయన అన్నారు.

ప్రముఖ దావాకారులగల ప్రతి ఫ్యాక్టరీ ఉనికి గురించి కొత్తగా పరిశీలిస్తామని ప్రధాని చెప్పారు భోపాల్ విషాద సంఘటన వంటివి జరగకుండా పారిశ్రామికవేత్తలకు మరిన్ని అడికారాలు ఇస్తామని ఆయన అన్నారు.

భోపాల్ సంఘటనవల్ల మధ్యప్రదేశ్‌లో తమపార్టీ విజయావకాశాలపై ఎలాంటి ప్రభావంలేదని, అసలు ఇప్పటివరకు అది ఎన్నికల సమస్యే కాలేదని ప్రధాని చెప్పారు.

స్వాతంత్ర్య సమరకాలంలో బ్రిటిష్ సామ్రాజ్యవాదులను ఎదుర్కొనిన రీతిలో మార్క్సిస్టులు ఇప్పుడు మితవాదులను దేశ శత్రువులకు వత్తాసు ఇస్తున్నారని ఆయన ఉత్తర కలకత్తాలో ఒక ఎన్నికల సభలో ప్రసంగిస్తూ ఆరోపించారు.

సోవరిజం స్థాపించాలని కంకణం కట్టుకున్నకాంగ్రెస్ (ఐ)ని బలపరచవలసిందిగోయి. బాధ్యతగల పార్టీలకు వత్తాసుఇవ్వడం అత్యావశ్యకమని ఆయనఅన్నారు.

పోలింగ్‌రోజున మార్క్సిస్టులుదౌర్జన్యానికి పాల్పడేఅవకాశం వున్నదని, అయితే పశ్చిమబెంగాల్‌కు మార్క్సిస్టుల చీడను వదిలించేందుకు నిర్భయంగా పోలింగ్ కేంద్రాలకువెళ్ళి ఓటువేయాలని శ్రీ రాజీవ్‌గాంధీ ప్రజలనుకోరారు.

బేకులు లేని బస్సు తెచ్చినతంటా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 17

హైదరాబాదులోని ఒకప్రముఖ స్కూల్‌కు చెందిన బస్ గాంధీ భవనీపద ఎదుటగా ఉన్న ఒక పోలీసు వాహనంతో సహా అనేక మోటారు వాహనాలను ఢీకొన్నది. ఈ ప్రమాదంలో ఒక స్కూటరు నడిపే వ్యక్తి గాయపడినట్లు మినహా అధ్యక్ష వల్లమరెవరూ గాయపడలేదు

గాంధీభవన్ ట్రాఫిక్ సిగ్నల్‌వద్ద ఆగి ఉన్న ఒక పోలీసు జీపును, పోలీసులు ఢీకొనడంతో మూడు అంబాసిడర్ కార్లు, ఒక పిక్‌అప్ వాన్, రెండు స్కూటర్లు ఈ ప్రమాదంలో దెబ్బతిన్నాయి.

బస్ డ్రైవర్‌కు బ్రేకులు వెంటనే అప్లై కాలేదు. ఈ బస్‌కు బ్రేకులు పేయిల్ అయినట్లు ఒక పోలీసు అధికారి చెప్పారు.

ఇం.కాం, ఆర్.ఎస్.ఎస్.లు మారలేదు: పరిస్థితిమారింది

న్యూఢిల్లీ, డిసెంబర్ 17

"ఇందిరా కాంగ్రెస్ మారలేదు. ఆర్.ఎస్.ఎస్ మారలేదు. మారిందల్లా పరిస్థితి మాత్రమే."

ఇం.కాం - ఆర్.ఎస్.ఎస్ సంబంధాలపై ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ రాజీవ్‌గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు.

ప్రస్తుత ఎన్నికల ప్రచారంలో ఇం.కాం అధ్యక్షుడుగాని, సీనియర్ నాయకులుగాని గతంలోవలె ఆర్.ఎస్.ఎస్‌ను ఎందుకు విమర్శించటంలేదని ప్రశ్నించగా శ్రీ వర్మ ఈ దశలో ఆర్.ఎస్.ఎస్ ప్రధానలక్ష్యాలని అది పూర్వ రంగంలకి వెళ్ళిపోయిందని అన్నారు.

ఆర్.ఎస్.ఎస్ పై విమర్శలు విసరాక పోవటమన్నట్టి ఆ సంస్థయెడల ఇం.కాం. వైఖరిని 'మార్చువట్టిందనుకోవచ్చా' అని ప్రశ్నించగా ఇం.కాం. విధానంలో మార్పులేదని శ్రీ వర్మ అన్నారు. ఇప్పుడు మతతత్వాలు లేవనీ, ఎద్దైనా సంఘటించినా అందులో ఆర్.ఎస్.ఎస్. పాల్గొనుందని నిరూపణకావాలనీ ఆయన అన్నారు. అలాంటప్పుడు ఇప్పుడు ఆర్.ఎస్.ఎస్‌ను అడిగానుకోవటం ఎందుకన్నారు.

ఆర్.ఎస్.ఎస్ మతవత్సలమని గానీ, లేక లౌకిక వత్సలమని గానీ మేము అనటం లేదు. ఆ సంస్థ మతంపైపు మొగ్గు చూపిందని మాత్రమే మేము అన్నాం. ఇటీవలి కాలంలో అరాటిలు ఇరవులకన్నా మరింత మత తత్వంతో వ్యవహరించారు. ఇం.కాం.కు సీట్లు ఓటువేయరాదని వారు ఇచ్చిన పిలుపు మత రాజకీయం. దాన్ని మేము ఖండిస్తున్నాం" అని ఆయన అన్నారు.

బి.జె.పి-ఆర్.ఎస్.ఎస్. సంబంధాలు గురించి ఇం.కాం. అభిప్రాయం ఏమిటని ప్రశ్నించగా శ్రీ వర్మ "ఆ విషయంలో వాదుపైరం అంధకారంలో వున్నాడు" అన్నారు.

ఆర్.ఎస్.ఎస్. పై ఇం.కాం.కు సానుభూతి కలిగిందా అని ప్రశ్నించగా శ్రీ వర్మ 'వారూ మారలేదు మేమూ మారలేదు. పరిస్థితి మారింది" అన్నారు.

వీప్రదాని చరణ్ సింగా లేక వాజ్ పేయీనా?
మార్క్సిస్టులకు ప్రణబ్ ముఖర్జీ సూటిప్రశ్న

కలకత్తా డిసెంబర్ 17

ఇందిరా కాంగ్రెస్ యువ్వాల ఆర్థిక స్వావలంబన, స్థిరత్వం కావాలో, లేక పెద్దగా గర్జించిన, రాష్ట్రం వెలుపల ఆ ప్రతిపత్తుల వల్ల సంక్రమించే మాదార అదాపక పరిస్థితి కావాలో ప్రజలు ఈ ఎన్నికలలో తేల్చుకోవలసివుందని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ ప్రణబ్ ముఖర్జీ అన్నారు.

ఎన్నికల సందర్భంగా కలకత్తా దూరదర్శన్‌లో ప్రసంగిస్తూ శ్రీ ముఖర్జీ సి.పి.ఎం.తో సహా కొన్ని ప్రతిపక్షాలు కేంద్రంలో మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేద్దామని ఆశించటం హాస్యాస్పదంగా వుందని అన్నారు. ఇందిరా కాంగ్రెస్‌తో తాడుగా తలపడగల ప్రతి మిశ్రమ ప్రభుత్వంలో మార్క్సిస్టు పార్టీ పదవులు యివ్వగలదా? ఆ తేదాల్లు భూస్వాములు, బడా వ్యాపారస్తుల ఎజెండాలో కూడిన పదవులు ఇవ్వగలదా? అని ప్రశ్నించారు.

ప్రధానమంత్రి పదవికి చౌదరి చరణ్ సింగ్‌కు గానీ, లేక అటల్ బిహారీ వాజ్‌పేయికిగాని మార్క్సిస్టు పార్టీ పద్దతు యివ్వగలదా? ఆ తేదాల్లు భూస్వాములు, బడా వ్యాపారస్తుల ఎజెండాలో కూడిన పదవులు ఇవ్వగలదా? అని ప్రశ్నించారు.

ప్రధానమంత్రి పదవికి చౌదరి చరణ్ సింగ్‌కు గానీ, లేక అటల్ బిహారీ వాజ్‌పేయికిగాని మార్క్సిస్టు పార్టీ పద్దతు యివ్వగలదా? ఆ తేదాల్లు భూస్వాములు, బడా వ్యాపారస్తుల ఎజెండాలో కూడిన పదవులు ఇవ్వగలదా? అని ప్రశ్నించారు.

ఎన్నికల ఫలితాలు వెలువడిన తరువాత ఎన్నికల ఫలితాలు ఏమిటని శ్రీ ముఖర్జీ ప్రశ్నించారు.

ఎన్నికల ఫలితాలు వెలువడిన తరువాత ఎన్నికల ఫలితాలు ఏమిటని శ్రీ ముఖర్జీ ప్రశ్నించారు.

ఇందిరా కాంగ్రెస్ ప్రజాస్వామ్య వ్యవస్థకానీ నిరంకుశత్వాన్నాని ఏర్పడిన మంత్రుల్లోనూ ఆ పార్టీయే కారణమని ప్రతిపక్షాలు చెప్తున్న ఆరోపణను శ్రీ ముఖర్జీ తిరస్కరించారు.

చరణ్‌కు తప్పిన విమాన ప్రమాదం

వారణాసి, డిసెంబరు 17

జనతా మజ్దూర్ కిసాన్ పార్టీ అధ్యక్షుడు శ్రీ చరణ్‌సింగ్, మరో ఇద్దరు విమాన ప్రమాదంనుంచి అదృష్టవశాత్తు తప్పించుకు బయటపడ్డారు.

బి.జె. పి మాజీ నడిపిన ఆ విమానం ఇక్కడి బబ్‌పూర్ విమానాశ్రయంలో దిగినప్పుడు ఆ విమానం ముందు చక్రం ఊడిపోయింది. విమానం ప్రొల్లా ఫెరు, అందులో శ్రీ చరణ్‌సింగ్ తదితరులు ఎవరూ గాయపడలేదు

శ్రీ చరణ్‌సింగ్‌తోపాటు ఆ విమానంలో శ్రీ కర్తార్‌సింగ్, మరొకరు ఉన్నారు

జగ్‌తార్‌సింగ్‌కు 31వ తేదీదాకా జుడీషియల్ కస్టడీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 17

జగ్‌తార్‌సింగ్‌ను డిసెంబరు 31వరకు జుడీషియల్ కస్టడీలో ఉంచమని అనుమతి చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ శ్రీ ఎ.పి. గుప్తా ఆదేశించారు.

శ్రీమతి ఇందిరాగాంధీ హత్యానంతరం అరెస్టు అయినప్పుడు చట్టం క్రింద అరెస్టు చేసిన విషయం పాఠకులకు తెలిసిన విషయమే.

దేశ విచ్ఛిత్తికి దారితీస్తున్న ఇం.కాం: చరణ్ ఆరోపణ

గయ (బీహార్), డిసెంబరు 17

దేశవిచ్ఛిత్తికి దారితీసేవిధంగా కాంగ్రెస్ (ఐ) దారితీస్తోందని స్వాతంత్ర్యోద్యమ వర్చస్సు 87సంవత్సరాల తరువాత దేశ ప్రజలు అకలిలో అలమటించాల్సిన స్థితి వచ్చిందని జి.ఎం.కె.పి అధ్యక్షుడు శ్రీ చరణ్‌సింగ్ ఆరోపించారు.

తమపార్టీ అధికారంలో కిచ్చిన్తే ఏటా 1.68కోట్లమందికి కనీసపాధికల్పించగల జనతా పరిశ్రమలను ప్రోత్సహించగలదని గత్తర ఒక ఎన్నికల సభలో ప్రసంగిస్తూ ఆయన అన్నారు కనీస పరిశ్రమలు ఉత్పత్తి చేయాలని సరకులు వేటినీ పెద్ద పెద్ద వాణిజ్య పారిశ్రామిక సంస్థలు ఉత్పత్తి చేయకుండా చూస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ (ఐ)కి అధికారం కట్టబెడితే మరి అదేపని చేయగలదని ప్రజలను ఆయన విజ్ఞప్తి చేశారు.

బోపాల్ ప్రజల్లో విశ్వాసం; తిరిగి రాక

భోపాల్, డిసెంబర్ 17:

"అవేకేషన్ ఫెయిర్" కార్యక్రమం క్రింద యూనియన్ కార్బైడ్ ఫ్యాక్టరీలోని 16టన్నుల విషవాయువులో పగలికి పైగా శాస్త్రజ్ఞులు, సాంకేతికవేత్తలు సోమవారం వాయువులనికి శుద్ధి చేశారు.

నగరాన్ని వదిలివెళ్ళిన ప్రజలు కొద్దికొద్దిగా వచ్చి తిరిగి రావడం కూడా అప్పుడే ప్రారంభమైంది.

ముఖ్యమంత్రి శ్రీ అర్జున్‌సింగ్ సి.ఎస్.ఐ మదాన్‌కే ఇండస్ట్రీస్ ఎం.డి.తో కలసి కార్యక్రమాన్ని అజమాయిషీ చేస్తున్న ఇండియన్ పెట్రోకెమికల్స్‌కు చెందిన డాక్టర్ రామన్ విలేకరులతో మాట్లాడుతూ ఆవరేషన్ ఫెయిర్ కార్యక్రమాన్ని త్వరితగతిన చేశామని సాయంత్రానికల్లా ఎనిమిది టన్నుల విషవాయువును "కార్బరిల్" అనే క్రిమి సంహారక ఔషధంగా మార్చారని తెలిపారు బుధవారం సాయంత్రానికి కార్యక్రమం పూర్తి అవుతుందని శ్రీ అర్జున్‌సింగ్ ప్రకటించారు.

పరిశ్రమకోసం 16 గ్రామాల విషవాయు ప్రభావాన్ని నాశనం చేయకుండా వుండాలని హైకోర్టు ఇచ్చిన ఆదేశంగురించి ప్రస్తావించి, కొద్ది వందల గ్రామాలు ఇందుకు బాధితులని కోర్టుకు దురాక్షస పెట్టుకోనున్నట్టు ముఖ్యమంత్రి తెలిపారు. ఈపార్టరీని ఎట్టిపరిస్థితిలో మధ్యప్రదేశ్‌లో వుండనివ్వబోమని ఆయన అన్నారు.

సహాయక శిబిరాల్లో వున్న 12 600 మందిలో దాదాపు రెండువేలమంది నగరానికి తిరిగి వచ్చారు

జనం ఏమీలలో తిరావడంతో స్తంభించిపోయిన పౌర జీవితం మళ్లీ గాడిన పడింది. కార్యాలయాలలో హాజరు పెరిగింది. బస్సులు, ఇతర శకటాలు తిరుగుతున్నాయి. కొన్ని దుకాణాలు తెరిచివున్నాయి. పాలు, కూరగాయలు ఇంకా దొరకడం లేదు. పోలీసు, రిజర్వు దళాలు నిర్మానుష్యంగా వున్న వీధులలో కవాతుగా తిరుగుతున్నాయి.

పశువులకు గర్భస్రావం

ఇక్కడ ఈ నెల ఆరంభంలో యూనియన్ కార్బైడ్ ఫ్యాక్టరీ నుండి విడైన విషవాయువు సోకిన పశువులకు వారం రోజులలోగానే గర్భస్రావం జరిగింది. ఆవులు, గేదెలు పాలు ఇవ్వడం పగలికి సగం తగ్గింది. కొన్ని అసలే పాలు ఇవ్వడంలేదు.

ఈ విషవాయువువల్ల చాలా పశువులు కోళ్లు పక్కలు, గేదెలు, మేకలు ఎండు, గుర్రాలు మరణించాయి, దాని దాపు చేయడానికి జి.ఎం.కె.పి అధ్యక్షుడు శ్రీ చరణ్‌సింగ్ ఆరోపించారు.

నక్సలైట్ల బెడద ఉన్న ప్రాంతాలలో అభ్యర్థులకు పోలీసు రక్షణ

హైదరాబాద్, డిసెంబర్ 17

నక్సలైట్ల బెడద ఎక్కువగా ఉన్న అదిలాబాద్, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, ఖమ్మం జిల్లాలలో లోక్‌సభ ఎన్నికలకు పోటీచేస్తున్న అభ్యర్థుల భద్రత కు-నోపెన్ రక్షణ కల్పించబడింది పోలీసు డైరెక్టర్ జనరల్ శ్రీ ఎం. మహేంద్రారెడ్డి ఈ సంగతి తెలియచేశారు.

27 వ తేదీన జరగనున్న ఎన్నికలకు పోలీసు యంత్రాంగాన్ని కట్టుదిట్టం చేశామని ఆయన చెప్పారు.

రాష్ట్రంలోగల 40 వేలమంది పోలీసు బలగాలకి రోడ్డుగా ఎన్నికలకొసం మరో 14 కంపెనీలకేంద్రబలాన్నికూడా రాష్ట్రానికి రప్పిస్తున్నారని, ఎన్నికలప్పుడు 4100 సంచార పోలీసుబృందాలను నిలుపుతామని ఆయన వివరించారు. ప్రతిజిల్లాలోనూ సుమారు 200 సంచారబృందాలుంటాయని, ఒక్కొక్క బృందం 7-8 గ్రామాలలో తిరుగుతుందని ఆయన తెలియచేశారు.

శాంతిభద్రతలకు సంబంధించినసమస్యలను ఎదుర్కోడానికి ప్రత్యేక దళాలను సిద్ధంగా ఉంచుతామని చెప్పారు. 24వ తేదీన పోలింగ్‌పూర్తి అయ్యేవరకు రాష్ట్రానికి సరిహద్దులైన కేరళ, తమిళనాడు, ఒరిస్సా లను కూడా అంధ్రకు కొన్ని పోలీసు బలాలను పంపారని రాష్ట్రప్రభుత్వం అర్థంచేసుకుందని ఆయనఅన్నారు.

లోకజ్ఞనగల గిరిజన ప్రాంతాలలో ప్రత్యేక దళాలను నియమించాలమని అన్నారు.

10వందల పోలీసు సిబ్బంది ఇప్పటికే 24 గంటలూ డ్యూటీలో ఉన్నారని ఆయన చెప్పారు. శ్రీ అంజయ్య, శ్రీ అంబిల్ ధర్మలింగం శ్రీ కడుణాధికి రక్షణ కలిగించగోరుతూ టెలిగ్రాములు అందజేశారు.

కాంగ్రెస్ (ఐ) ఎం.పి. శ్రీ శివాజీ గణేశన్‌కు కూడా పోలీసు రక్షణ కల్పించబడిందని శ్రీ ఓటా అన్నారు.

కరుణానిధి, శివాజీలకు పోలీసు రక్షణ

మద్రాస్, డిసెంబర్ 17

డి.ఎం.కె. అధ్యక్షుడు శ్రీ ఎమ్. కరుణానిధికి తగిన పోలీసు రక్షణ కల్పిస్తామని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి తెలిపారు.

మహబూబ్‌నగర్‌కు 20న కృష్ణా రాక

మహబూబ్‌నగర్ డిసెంబరు 17

ప్రముఖ తెలుగు సినినటుడు శ్రీ కృష్ణ ఈ నెల 20న శనివారం ఇక్కడకు వస్తారని మధ్యాహ్నం 3 గంటలకు నేదియలో జరిగే సభలో ఆయన ప్రసంగిస్తారు.

21న ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీకూడా ఇక్కడకు వస్తారని తెలుస్తోంది. (కరు)

ప్రజల్లో విశ్వాసం; తిరిగి రాక

ఇందిరాగాంధీ వీలునామా

న్యూఢిల్లీ, డిసెంబరు 17:

శ్రీమతి ఇందిరా గాంధీ మరణించడానికి మునుపు ఎప్పుడో ఒక వీలునామా వ్రాసింది" వారాలు. ఆమె నివాసంలో ఆమె వాడుకునే బల్లపై కనుపించిన కాగితాలు చూడగా ఇది తెలిసింది.

"నా ప్రజలకు, నా దేశానికి నాప్రేమపూర్వకమైన అనే భావం వాటిలో వ్యక్తమయింది. 'కొందరు భయపడుతున్నట్లు మరి కొందరు చేస్తున్నట్లు ప్రజలను వారణ కృత్యం మాలంగా నేను మరణిస్తే అనే మాటలతో ఆ వాక్యం ప్రారంభమయింది. దానిపై తేదీ ఏమీ లేదు.

ఆ కాగితంపై ఆమె సంతకమూ లేదు. కనుక ఇంకా పూర్తిగా వ్రాయాలని ఆమె అనుకున్నట్లు భావించబడుతున్నది. కొన్ని పదములను ఆమె జాగ్రత్తగా సరిదిద్దారు.

"మరణం వస్తుందనే భావన నాకు లేదు. ప్రయాణం, మానసిక శాంతి నన్ను వీలునామా వంటిది వ్రాయమని ప్రోత్సహించినాయి. దారుణ చర్య పరిణామంగా నేను తనిఖీలో-అహింసాచార్యహంతకుని ఆలోచనలోనూ చేసేపనిలోను వుంటుందని నాకుతెలుసు - ఈ దేశాన్ని ముందుకు నడిపించడంలో నాపట్టుదల, ప్రయత్నం ఎంత మాత్రం భంగపడవు. నా ప్రజలపట్ల దేశంపట్ల గల ప్రేమను కప్పిపుచ్చే ద్వేషం అంటూ ఏమీ వుండదు. ఒక తరి ప్రేమ గురించి వ్రాసినది భారత్ విషయంలో కూడా నేను అన్వయించగలను.

మన సమైక్య సంస్కృతి, వారసత్వం, అందులోని భిన్నత్వం వుంటే, ప్రజల స్వేచ్ఛమనోనిబ్బరం, వీటి గురించి గర్వపడతని వాడు భారతీయులుగా ఎలా వుండాలో నాకు అర్థం కాదు. ఏ భాగం మోయవలసి వచ్చినా, ఏ విపత్తు ఎదురయినా మన ప్రజలు నిబ్బరంకోల్పోరు. వాడు ద్వేషవిశ్వాసం గలవాడు, దారిద్ర్యంలోను, కష్టాలలోను స్వతంత్రంగా వాడు అసంతోషాలనే చూసగలడు."

ఈ వ్రాతప్రతి మూడు పుటలలో వున్నది. దీని కాపీని ప్రధాని కార్యాలయం విలేకరులకు అందజేసింది.

నగరంలో ఆటో డ్రైవర్ల సమ్మె

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్ డిసెంబరు 17:

జంటనగరాలలోని ఆటో రిక్షా డ్రైవర్లు తమకోర్కెల సాధనకై సోమవారం ఆటోలు నడపడాన్ని మానుకున్నారు. వలిగా సుమారు 11 వేల ఆటోలు తిరగలేదు.

తమ కోర్కెలను ప్రభుత్వం దీర్ఘకాలంగా పరిష్కరించనందుకు, ఆటో డ్రైవర్లను పోలీసులు వేధించడానికి నిరసనగా వారు ఈ పర్యాయం దిగారు.

ఇతర కోర్కెలతోబాటు మద్రాసు నగరంలో ఉన్నట్లు హైదరాబాదులో గూడా ఆటో చార్జీలను పెంచాలనీ, ప్రమాదాలలో మరణించిన ఆటోడ్రైవర్లకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలనీ, ఆటోడ్రైవర్లకు ఇళ్ళ స్థలాలు కేటాయించాలని కోరుతూ ఒక్కరోజు ఇందుకు జంటనగరాలలో ఆటో డ్రైవర్ల సంఘం అఖిల హైదరాబాద్ ఆటో డ్రైవర్ల సంఘం పిలుపు ఇచ్చింది.

ఆటోలు పాక్షికంగా నిలిచి పోవడంతో సిటీబస్సులలో రద్దీ పెరిగింది. అంతేగాక పైవేటు టాక్సీలకు, టాక్సీలకు గిరాకీ పెరిగింది.

ఎస్.వి. సుబ్బారెడ్డి ప్రభృతులు ఇం.కాం.లో చేరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 17:

నలుగురు మాజీ మంత్రులు, నలుగురు మాజీ శాసన సభ్యులు, వేలాది మంది అనుచరులతో సోమవారం కాంగ్రెస్ పార్టీ చేరారు. వారు ఇంతవరకు తెలుగు దేశం ప్రజాస్వామ్య తెలుగు దేశం, జనతా పార్టీలకు చెందిన వారు.

ప్రజాస్వామ్య తెలుగు దేశంకు చెందిన మాజీ మంత్రులు సర్వశ్రీ ఎస్. వి. సుబ్బారెడ్డి వి. లక్ష్మీనారాయణ మేచినేని కిషన్‌రావు, జి. మోహన్‌రెడ్డి, జనతా పార్టీకి చెందిన మాజీ శాసన సభ్యుడు శ్రీ పాగపుల్లారెడ్డి. ప్రజాస్వామ్య తెలుగు దేశానికి చెందిన మాజీ శాసన సభ్యులు సర్వశ్రీ ఆర్. కె. రామచంద్రరావు, గిరిజాల వెంకటస్వామి నాయుడు, నరేంద్రరెడ్డి తమ పార్టీలో చేరినట్లు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి సోమవారం విలేకరుల సమావేశంలో చెప్పారు.

విదేశాల, తెలుగుదేశానికి చెందిన భువనగిరి పురపాలక సంఘం అధ్యక్షులు శ్రీ డి. కృష్ణ. కోదాడ మార్కెట్ కమిటీ అధ్యక్షులు శ్రీ సుబ్బరామయ్య హుజూర్‌నగర్ మార్కెట్ కమిటీ అధ్యక్షులు శ్రీ ఇ. లక్ష్మీనారాయణ నల్గొండ జిల్లా తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి శ్రీ లజ్జిరెడ్డి భువనగిరి తాలూకా తెలుగు దేశం కన్వీనర్ శ్రీ టి. వీరారెడ్డి గూడా కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు అయన తెలిపారు.

వ్రతిపక్ష ప్రతినిధుల సమావేశానికి హాజరైన శ్రీ కిషన్‌రావు ప్రస్తుత పరిస్థితులలో దేశ సమైక్యతను పరిరక్షించే కేంద్రంలో సుస్థిర ప్రభుత్వాన్ని ఇవ్వగలిగే పార్టీ కాంగ్రెసు పార్టి ఒక్కటేనని విశ్వసించి తమ నియోజకవర్గంలోని 5250 మంది కార్యకర్తలతో కాంగ్రెస్ పార్టీలో చేరాలని నిర్ణయించినట్లు చెప్పారు.

22, 23 లలో రాష్ట్రంలో రాజీవ్ పర్యటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 17:

అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ ఈ నెల 22, 23 తేదీలలో ఆంధ్ర ప్రదేశ్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డి సోమవారం గాంధీ భవన్‌లో పత్రికల వారితో మాట్లాడుతూ, తాత్కాలికంగా నిర్ణయించిన కార్యక్రమం ప్రకారం 23 వ తేదీ మధ్యాహ్నం శ్రీ రాజీవ్ గాంధీ కర్ణాటక నుండి మహారాష్ట్రకు వెడతారు.

అక్కడ నుండి నందిగామ, ఒంగోలు, గుంటూరు, విజయవాడ, ఏలూరు, పోలవరం, రాజమండ్రిలో జరిగే బహిరంగ సభలలో ప్రధాని పాల్గొంటారు. అర్ధరాత్రి అయన రాజమండ్రిలో నే మకాం చేస్తారు.

ఆ మరుసటి రోజు శ్రీ రాజీవ్ గాంధి అమలాపురం, కాకినాడ, ఎలమంచిలి, విజయనగరం, విశాఖపట్టణం, హైదరాబాదు, వరంగల్, కరీంనగర్‌లలో జరిగే బహిరంగ సభలలో పాల్గొని, అక్కడ నుండి మహారాష్ట్రకు వెడతారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ అభ్యర్థుల ప్రచారం కోసం ప్రముఖ హిందీ నటుడు శ్రీ అమితాబ్ బచ్చన్ ఇక్కడకు వచ్చే విషయం ఇంకా నిర్ధారణ కాలేదని శ్రీ రాజశేఖరరెడ్డి ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పారు

ప్రఖ్యాత సినీ నటుడు శ్రీ కృష్ణ ప్రధాని శ్రీ రాజీవ్ గాంధి నాయకత్వాన్ని బలపరుస్తూ, రాష్ట్రంలో ప్రచారం చేయవలసిందిగా సినీ నటులు శ్రీ అమితాబ్, శ్రీ శివాజీ గణేశన్‌లను కోరారని అయన చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము — అటవీ శాఖ

డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ కార్యాలయం,
వరంగల్ సౌత్ డివిజన్.

Rc. No. 2213/H3/84 తేదీ: 5-12-1984

అమ్మకం

ప్రభుత్వ కలప డిపో, మహబూబాబాద్ నందు లాట్లుగా పేర్చబడి వున్న కలప అమ్మకం డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్, వరంగల్ సౌత్ వారిచే గానీ లేదా ఇతనిచే అధికారం యివ్వబడిన అధికారిచే గాని ఈ క్రింద తెల్పబడిన స్థలము మరియు తేదీలో నిర్వహింపబడును.

ప్రభుత్వ కలప డిపో పేరు	అమ్మకం తేది		పరిపాయం యొక్క సుమారు పరిమాణం
1. మహబూబాబాద్	20-12-1984 ఉ. 10.30 గం.	పేరు	150 Cmt.
		బాన్-పేరు	25 "
2. నర్సంపేట	21-12-1984 ఉ. 10.30 గం.	పేరు	150 "
		బాన్-పేరు	25 "

(సం) ఎం. ఎస్. మొయిద్దీన్,
డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్.
వరంగల్ సౌత్.

DIPR No. 2580/Ad-1/C2/84

ది ఆంధ్రప్రదేశ్ డెయిరీ డెవలప్‌మెంట్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్

మేనేజింగ్ డైరెక్టరు కార్యాలయం,
లాలాపేట, హైదరాబాద్ – 500 017

నోటిఫికేషన్

నెం. 24081/JE (S) 84. తేది. 12-12-1984

ఏ.పి. డెయిరీ డెవలప్‌మెంట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్‌కు చెందిన వివిధ యూనిట్లకు చెందిన అల్యూమినియం అలాయ్ మిల్క్ క్యాన్‌లను మరమ్మత్తు చేయుటకు గాను కాంట్రాక్టర్లుగా రిజిష్టర్డు కాబడుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి. సంవత్సరానికి మరమత్తులు చేయవల్సి వున్న క్యానుల మొత్తం సంఖ్య సుమారు 6000 నెంబర్లు. ఆసక్తి గల వ్యక్తులు తమ సంస్థ యొక్క రిజిస్ట్రేషను కొరకు దాఖలుచేస్తూ, తమ సంస్థయొక్క పూర్తి వివరాలు అనగా తమవద్ద వసతిగల సామగ్రి లాథేషన్ మరియు వోనర్ షిప్ వగైరా గురించి తెలియజేయవలెను. వీటితో పాటు గతానుభవంఎదైనా వుంటే తెలియపర్చవలెను. ఈ కార్యాలయం నుండి సమాచారం అందగానే, దరఖాస్తు దారులు తమ ఫాక్టరీని దర్శించుటకు ఇన్‌స్పెక్షన్ అధికారికి సహకరించవలెను. దరఖాస్తుదారుడు దరఖాస్తుతోపాటు రిజిస్ట్రేషన్ రూపము క్రింద రూ. 250 (తిరిగి యివ్వబడదు) లను దాఖలు పర్చవలెను. వీటిని సంపుటపైన "Application for registration of Contractors for can repairs" అని స్పష్టంగా వ్రాసి ఈ క్రింది సంతకం దారునికి తేది 31-12-1984 నాడు గాని లేదా అంతకు ముందుగా గాను తాఖలు పర్చవలెను.

(సం) డైరెక్టర్
(మార్కెటింగ్)

తెలంగాణ

ఆంధ్రప్రదేశ్ ఎడ్వాంటేజ్‌మెంట్స్ విషయంగా చేసిన ప్రశ్నావళికి జవాబులతో త్రిప్పి పంపుటకు మరియు సలహాలు, విన్నపములు అందచేయుటకు నిర్ణయించిన గడువు 15-12-84 నుండి తరిగి 31-12-1984 వరకు పొడిగించి బడినది.

అ. వెం. సూర్యారావు,
మెంబర్-సెక్రటరీ,
ఆం.ప్ర. దేవాదాయ కమీషన్,
హైదరాబాద్-500022.

DIPR No. 2578/Adl/C2/84

కాంగ్రెస్ (ఐ) మళ్ళీ అధికారానికివస్తే..

కలకత్తా, డిసెంబరు 17

దేశంలో అందరికీ భద్రతాభావం కలిగించేందుకు కేంద్రంలో ప్రతిపక్ష పార్టీలతో కూడిన జాతీయ ప్రభుత్వం ఏర్పడటం ఒక్కటే మార్గమని జమ్మూ-కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ డా॥ ఫరూక్ అబ్దుల్లా చెప్పారు.

ప్రస్తుతం నున్న రూపంలో దేశ అభివృద్ధికి కాంగ్రెస్(ఐ) తోడ్పడదని, ఆ పార్టీ అధికారంలో వుంటే ఎవరికీ రక్షణ వుండదని ఆయన కలకత్తా సెంట్రల్‌లో బుధవారం విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ చెప్పారు.

1980 సం॥ ఎన్నికల్లో కాంగ్రెస్(ఐ)ని అధికారిక మీద ఇస్తారు ఎందుకు వ్యతిరేకిస్తున్నారు? ఆ పార్టీ మౌలిక విధానాలు అన్నారు. ఇప్పుడు ఒకటేకదా అని ప్రశ్నించగా, 1980 తర్వాత ఆ పార్టీలో ఎంతో మార్పు వచ్చిందని స్వానుభవం ద్వారా తెలుసుకున్నామని డా॥ అబ్దుల్లా అన్నారు.

పశ్చిమ బెంగాల్ కామరాజ్ ప్రంట్ అధ్యక్షులకు మద్దతుగా డా॥ అబ్దుల్లా రెండు రోజులపాటు రాష్ట్రంలో పర్యటిస్తున్నారు.

శ్రీమతి గాంధీ హత్య తర్వాత దూరదర్శన్‌లో ప్రసంగిస్తూ శ్రీ రాజీవ్ గాంధీకి మద్దతు ఇవ్వవలసిందిగా ఎందుకు కోరారని ప్రశ్నించగా "అప్పటికి ఎన్నికలు ప్రకటించలేదు" అని ఆయన సమాధానమిచ్చారు.

అనాడు దేశం గందరగోళంలో మునిగిపోయివుంది. ఢిల్లీమంటలు పోతున్నాయి. ప్రతిచోట రక్తపాతం. అన్నిచోట్లా అల్లర్లు వ్యాపిస్తున్నాయి. ఆ సమయంలో ప్రధానికి మద్దతు ఇవ్వవలసిందిగా కోరడం ప్రతి భారతీయుడి కర్తవ్యం. రాజకీయ ప్రయోజనాలు, దేశభద్రత ఈరెండు కలిసొచ్చినవైనవి అని డా॥ అబ్దుల్లా వివరించారు.

ఢిల్లీపాలకులు ఆ సరిస్తున్న విభజించి పాలించువిధానం రాజకీయ అవకాశవాదం వల్లనే దేశం వివిధ ప్రాంతాలలో చీల్చబడి వాదకార్యకలాపాలు పెచ్చుపెరిగాయని ఆయన అన్నారు.

బహిరంగ నోటీసు

నా కయిదీ శ్రీ కాజా మొయినుద్దీన్ s/o షేక్ వుమర్, రంగారెడ్డి జిల్లా, సబార్డినేట్ జడ్జి నుండి ఫర్ సెక్యువల్ ఇన్‌జెక్షన్‌నుకుగాను O. S. No. 424/84 కేసును కె. లక్ష్మీనారాయణ రెడ్డి s/o రామ్‌రెడ్డి, ఇతని వారసులు, వ్యక్తులు, ఏజెంట్లు – రంగారెడ్డి జిల్లా హయతనగర్ తాలూకా, కొత్తపేట గ్రామములో నా క్లయింట్ యొక్క స్వాధీనం మరియు అనుభవంలో వుండు సర్వే నెం. 97.98 మరియు 99 లందు 20 ఎకరాలు, 27 గుంటల భూమికి సంబంధించి వీరు ప్రవేశించకుండా కేసు వేసియున్నారు. మరియు శ్రీ కె. లక్ష్మీనారాయణరెడ్డి మరియు ఇతని ఏజెంట్లు వగైరా నా క్లయింట్ స్వాధీనంలోనూ మరియు అనుభవంలోనూ ఉండు భూమి విషయంలో మూడవ వ్యక్తులతో ఒప్పందము జరుపుచుటకుగాను, అన్యాక్రాంత మనుకగాని (దరిమిలి ఉత్తర్వులు వచ్చు వరకు) వీలు కాకుండా ఐ. ఎ. నెం. 1243/84 మరియు ఐ. ఎ. నెం. 1743/84 లో ఒక తాత్కాలిక ఇంజెక్షన్ తెప్పించినారు. పైభూమికి సంబంధించి కె. లక్ష్మీనారాయణరెడ్డితో ఎలాంటి లావాదేవీలు చేసుకోరాదని ప్రజలకు తెలియజేయబడినది.

వసీం అహమ్మద్,
అడ్వకేట్, 4-1-634,
ట్రూప్ బజార్, హైదరాబాద్, ఆం.ప్ర.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

జనరల్ సూపరింటెండెంట్ వారి కార్యాలయం,
పి. డబ్ల్యు. వర్క్ షాప్స్ & స్టోర్సు,
హైదరాబాద్ – 500 004

టెండరు నోటీసు

No. GS/HYD/7/84-85 తేది 5-12-84

ఈ క్రింది సామగ్రి సరఫరా చేయుటకై సీలువేసిన టెండర్లు యీ కార్యాలయంకు తేది, 9-1-1985నాడు మ. 3 గం.లకు లేదా అంతకు ముందుగా చేరునట్లు యీ క్రింది సంతకందారుచే కోరబడుచున్నవి. సదరు టెండర్లు అదేరోజు మ. 3.30 గం॥కు టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

క్రమ సంఖ్య	వివరణ	పరిమాణం	సుమారు సొమ్ము
1)	60 Amps మెయిన్ స్విచ్‌లు బేట్ మీ-ఎం ఇ ఇ తయారి	20 నంబర్లు	60,000
2)	15 హెచ్.పి. మోటార్లకు రివర్స్ బుర్ స్టార్టర్-కట్లర్ హేమర్	20 నంబర్లు	

ఆసక్తిగల టెండరుదారులు విడివిడిగా దరఖాస్తు పెట్టుకొని, రూ. 15-75 లను జనరల్ సూపరింటెండెంట్, పి. డబ్ల్యు. వర్క్ షాప్స్ అండ్ స్టోర్స్, హైదరాబాద్ వారి పేర్న ఏదైనా జాతీయ బ్యాంకు నుండి తీసుకొన్న డిమాండ్ డ్రాఫ్టులు ద్వారా చెల్లించి టెండరు షెడ్యూళ్ళు పొందవలెను. పోస్టుద్వారా టెండరు షెడ్యూళ్లు పొందగోరే టెండరుదారులు తపాలా చార్జీల నిమిత్తం టెండరు షెడ్యూలు ఒకటికి అనునంగా రూ. 5.00 చెల్లించవలెను.

టెండరు షెడ్యూళ్ళ కొరకు అభ్యర్థనలు అందుకోబడు ఆఖరు తేది. 28-12-1984

టెండరు షెడ్యూలు జారీ చేయబడు ఆఖరు తేది. 31-12-1984

తపాలా రవాణాలో టెండర్లు ఆలస్యంగా అందినను లేదా పోయినను యీ కార్యాలయం బాధ్యత వహించదు. టెండరు షెడ్యూళ్ళ జారీకు ఎట్టి పరిస్థితులయందును తిరిగి యివ్వబడదు.

ఏ కారణం తెలియజేయకనే ఏదీని లేదా అన్ని టెండర్లను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు యీ క్రింది సంతకందారు అధికారం కల్గియున్నాడు.

(సం) సి. ఎస్. ఎస్. రెడ్డి,
జనరల్ సూపరింటెండెంట్,
పి. డబ్ల్యు. వర్క్‌షాప్స్ & స్టోర్స్ హైదరాబాద్

DIPR No. 2584/Adl/C2/84

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

సూపరింటెండింగ్ ఇంజనీర్, ఐ డి వారి కార్యాలయము,
మెకానికల్ & వర్క్‌షాప్స్ సర్కిల్,
రెడ్‌హిల్స్, హైదరాబాద్–500004.

టెండరు నోటీసు నెం. M & W/I-1/84-85 తేది. 4.12.1984

గడువు తేది: 21-1-1985

ఈ క్రింద తెల్పిన ఎలక్ట్రికల్ సామగ్రి సరఫరా చేయుటకై పేరు పొందిన తయారీదార్లు / ప్రభుత్వ సంస్థలు / అధికారయుత డీలర్ల నుండి సీలు వేసిన టెండర్లను సూపరింటెండింగ్ ఇంజనీర్, మెకానికల్ & వర్క్‌షాప్స్ సర్కిల్, రెడ్‌హిల్స్, హైదరాబాద్ వారిచే తేది: 21-1-1985 మ. 3 గం.ల వరకు అందుకొనబడి, అదే రోజు సా. 4 గం.కు టెండరుదార్లు లేదా వారి అధికారయుత ఏజెంట్ల సమక్షంలో తెరువబడును.

1. సామగ్రి సరఫరా :

1) వివిధ సైజులలో అల్యూమినియం అర్థర్ కేబుల్స్.
2) ప్యానల్ బోర్డు క్యూబికల్ మరియు బస్ బార్.
3) గేజ్ల విద్యుద్దీకరణకు కావలసిన వోల్టమీటర్, AMMETER, చేంజ్ ఓవర్ స్విచ్, ఐ.సి.టి.పి స్విచ్‌లు, పుష్ బటన్‌లు వగైరా.
4) భద్రత సామగ్రి.

టెండరు షెడ్యూళ్ళకుగాను పి.ఏ.టు. సూపరింటెండింగ్ ఇంజనీర్, మెకానికల్ & వర్క్‌షాప్స్ సర్కిల్, రెడ్‌హిల్స్, హైదరాబాద్ వద్ద రూ. 15.00 లకు డిమాండు డ్రాఫ్టును స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, గన్ ఫౌండ్రి మీద పొంది, ఈ క్రింది సంతకందారుని కార్యాలయంలో చెల్లించి, తేది: 24.12.84 నుండి 10-1-1985 వరకు పొందవచ్చును. టెండరు షెడ్యూలు ఆరీదు తిరిగి యివ్వబడదు. మరియు టెండరు షెడ్యూలు బదిలీ చేయబడవు. టెండరు షెడ్యూళ్లు పోస్టు ద్వారా పొందగోరుదారు తమ స్వంత చిరునామా గల కవరుతో పాటు రూ. 5/- విలువ గల స్టాంపు అంటించి తేది 5-1-1985 నాటికి చేరునట్లు పంపవలెను. టెండరు షెడ్యూలు పోస్టు ద్వారా అందకపోయినను, ఆలస్యంగా అందినను, ఈ డిపార్టుమెంటు ఎట్టి బాధ్యత వహించదు.

(సం) టి. ఆర్. కె. శర్మ,
సూపరింటెండింగ్ ఇంజనీర్, ఐ. డి.

DIPR No. 2528/Adl/C2/84

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

మెడికల్ & హెల్త్ డిపార్టుమెంట్

Rc. No 9720/A6/1984 తేది. 28-11-84

నోటిఫికేషన్

1985-86 సం॥కు ఆహార సామగ్రి (DIET) వగైరా సామగ్రి, సరఫరాకై టెండర్లు.

విజయవాడ జిల్లాలోని ఈ క్రింది ప్రభుత్వ ఆసుపత్రులకు తేది. 1-4-1985 నుండి గాని లేదా కాంట్రాక్టు అర్డరు అందుకొన్న తేది నుండి (ఏ విధముగానైననూ) 31-3-1986 వరకు (చేరి) ఈ క్రింద తెలియజేసిన ఆహార సామగ్రిని సరఫరా చేయుటకు సీలువేసిన టెండర్లు (రూల్ సేటునందు) కోరుచూ నోటీసు యివ్వడమైనది.

సదరు టెండర్లు ఈ కార్యాలయములో తేది. 1985 జనవరి 7 (సోమవారం) నాడు మ. 2-00 గం.ల వరకు అందుకొనబడును.

ఆసుపత్రుల పేర్లు:

(1) బోధన్ (2) బన్సువాడ (3) యెల్లారెడ్డి (4) ఆర్మూర్ (5) వాలకొండ (6) చౌటుపల్లి (7) భోంగిరి (8) కిసాన్‌నగర్ (9) అవగ్రేడెడ్ పి.హెచ్.సి. గాంధారి.

అయితుముల పేర్లు॥

గ్రూపు-II :– పాలు (బోధన్ మరియు కామారెడ్డి తప్ప)
గ్రూపు-III :– రొట్టె
గ్రూపు-IV :– మాంసము
గ్రూపు-V :– పండ్లు
గ్రూపు-VI :– కూరగాయలు (పల్లిపాయలతో సహా)
గ్రూపు-VII :– వంట చెఱకు.

టెండరు పత్రముల కాపీలు, ప్రతి అనుపత్రికి కావలసిన స్పెసిఫికేషనతో పాటు ఆహార పదార్థముల షెడ్యూలు, సుమారు వార్షిక అవసరాలు, వివరాలు రూల్సులో టెండరు ఫారములకుగాను దరఖాస్తు పెట్టుకొని ఈ క్రింది సంతకదారునికి కార్యాలయం నుండి తేది. 5-12-1984 నుండి 5-1-1985 వరకు అన్ని పనిరోజులలో కార్యాలయపు పని వేళలలో, ఉ. 10-30 గం.ల నుండి సా. 5-00 గం.ల వరకు పొందవచ్చును.

సదరు దరఖాస్తులతో ప్రతి సామగ్రి గ్రూపునకు ప్రతి అనుపత్రికి గాను టెండరు ఫారముల ఖరీదు క్రింద రూ. 9-00 (రూపాయలు తొమ్మిది మాత్రం) లకు మరియు అమ్మకం పన్ను క్రింద రూ. 1-00 (ఒక రూపాయి మాత్రం) లకు ఈ క్రింది హెడ్ ఆఫ్ అకౌంటు క్రింద చలాను రూపంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్/రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా లేదా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క ఏదేని బ్రాంచిలో గాని లేదా ఏదేని ప్రభుత్వ ఖజానాలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జమకు కట్టి, పొందిన చలానను జతపర్చి పంపవలెను.

1. Cost of Tender form (One set) ... Rs. 9.00 (80 Medical A. Allopathy 35. Other receipts S. H. (06) Other Items.
2. Sale Tax Re. 1-00 040-Sales Tax-M.H. (10) receipts under the sales tax act-SH (other receipts.)

టెండరు ఫారములు ప్రభుత్వ సంస్థలు మరియు ప్రభుత్వ సహాయం పొందు కేంద్ర సంస్థలు లేదా ఇతర రాష్ట్ర సంస్థలకు ఉచితంగా యివ్వబడును, అయితే ఇందుకుగాను అవి ఆయా అధికారుల నుండి ఇందుకు సంబంధించిన సర్టిఫికేటును దాఖలు పర్చవలసి వుండును.

గమనిక: దూప్లికేటులో దాఖలుపర్చిన ప్రతి టెండరుతోపాటు తేది 1984 అక్టోబరు 1 నాడు లేదా ఆ తర్వాత టెండరుదారుడు తహశీల్దారునిచే సంతకం చేయబడి పొందిన సాల్వెన్సీ సర్టిఫికేటును లేదా గజిటెడ్ ఆఫీసరుచే అటెస్టు చేయబడిన సదరు నకలును జతపర్చి పంపవలెను. టెండర్లతో పాటు దరావతు సొమ్ము డిపాజిట్టు చలానులు, టెండరు పత్రములలో నిర్దేశించిన విధంగా ఆయా శాఖల నుండి తగిన విధంగా పొందిన అర్హతల పన్ను మరియు అదాయం పన్ను క్లియరెన్సు సర్టిఫికేట్లు జతపర్చి వుండవలెను.

(సం) డా॥ హరిగోవింద్
జిల్లా మెడికల్, హెల్త్ అధికారి,
విజయవాడ.

DIPR No. 2516/AdI/C2/84

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము — ప్రజాపనుల (రహదారులు & భవనములు) శాఖ

పర్యవేక్షక ఇంజనీరు వారి కార్యాలయము, (రహదారులు - భవనములు సర్కిల్) కరీంనగర్.

చిట్ టెండరు నోటీసు No. 26/TS/SEK/84-85 తేది 25-11-1984

టెండర్లు కోరుతూ ప్రకటన

ఈ క్రింది పనులు చేయుటకై అర్హులైన రిజిష్టర్డు కాంట్రాక్టర్ల నుండియు మరియు పేరుగల సంస్థల నుండియు ప్రతి పనికి విడివిడిగా మూసిన కవరులలో తేదీ. 3 గం. వరకు సీలువేసిన టెండరు పర్యవేక్షక ఇంజనీర్ (ఆర్ & బి) సర్కిల్, కరీంనగర్ వారిచే అందుకొనబడును. సదరు టెండర్లు అదే రోజు సా. 3-30 గంటలకు తెరువబడును. టెండరుదార్లు లేదా వారి అధికారం పొందిన ప్రతినిధులు హాజరగుటకు అనుమతింపబడెదరు.

క్రమ సంఖ్య	పని పేరు	కాంట్రాక్టు స్వభావము	దరావతు సొమ్ము: టెండరుతో దాఖలు చేయవలసిన డి.డి.	దరావతు సొమ్ము: ఒప్పందం సమయంలో డి. డి. లేదా చలాను	టెండరు షెడ్యూళ్ళు ఖరీదు & ఇఎండియే ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పేర్న చెల్లించవలసినది	పని పూర్తికి కాలం	అమ్మకం పన్నుతో టెండర్ డాక్యుమెంటు ఖరీదు సెక్ 13 (డి. డి / చలాను)	టెండర్లన్నీ దరఖాస్తులు అందుకొన్న ఖరీదు అఖరు తేది	టెండర్ డాక్యుమెంట్లు అమ్మబడు తేది	టెండర్లు అందు కొనబడు తేది	టెండర్లు పెట్టుటకు అర్హులైన కాంట్రాక్టర్ల వరగతి
1	2	3	4	5	6	7	8	9	10	11	12
1.	ఆదిలాబాద్ జిల్లా, ఆదిలాబాద్-బేలంపల్లి యొక్క కి.మీ. 1/6 లోగల నక్కాల నది వద్దగా హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం (మిగులు పని) (4వ పిలుపు)	ఎన్.పి.	30,000-00	20,000-00	ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆర్&బి) డివిజన్, బెల్లంపల్లి	12 నెలలు	210-00	8-1-85 మరియు 4-1-1985	8-1-85 నుండి 10-1-85 వరకు	23-1-85	1వ వరగతి మరియు అర్హులైన
2.	కరీంనగర్ జిల్లాలో ప్రోజెక్ట్ పెనుగొండ లాజిస్టిక్ భవన నిర్మాణం మరియు రిఫ్రిజిరేటర్ పార్కు 50 బల్క్ కూలర్లకై పెద్ద నిర్మాణం (మిగులు పని)	ఎన్.పి.	8,880-00	5,920-00	ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ర. భ) ప్రాజెక్టు కాలువల డివిజన్, కరీంనగర్	9 నెలలు	210-00	29-12-84	3-1-85 మరియు 4-1-85	9-1-85	2వ వరగతి మరియు అర్హులైన
3.	రామగుండం మరియు పెద్దంపల్లి మధ్య కి.మీ. 4/0 నుండి 7/0 వరకు కోల్‌బెల్ట్ రోడ్డు పార్కింగ్ చేయుట (మిగులుపని)	ఎన్.పి.	14,250-00	9,500-00	ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ర.భ) ప్రాజెక్ట్ డివిజన్, కరీంనగర్	12 నెలలు	105-00	డిటో	డిటో	డిటో	డిటో

గమనిక:

1) టెండర్ షెడ్యూళ్ళ కొరకు సంపు దరఖాస్తుతోపాటు టెండర్ పెట్టుటకు అర్హత కలిగివున్నట్లు తెలుపు వివరాన పత్రమును జతపర్చి పంపవలెను.
2) టెండర్ డాక్యుమెంటుల ఖరీదును 6 వ కాలంలో చూపిన ఎగ్జిక్యూటివు ఇంజనీర్ (ఆర్ & బి) డివిజన్ పేర్న ఈ క్రింది హెడ్ ఆఫ్ అకౌంట్‌నకు ప్రభుత్వ ట్రెజరీలో గాని లేదా స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్‌లో మరియు దాని ఏ ఇతర బ్రాంచీలలో గాని డిమాండు డ్రాఫ్టు లేదా చలానురూపంలో చెల్లించ వలెను. టెండర్ డాక్యుమెంటుల ఖరీదు ఎట్టి పరిస్థితులలోను తిరిగి ఇవ్వబడదు.

హెడ్ ఆఫ్ అకౌంట్ :– 882 Cash remittance and adjustments between officers rendering accounts the same Accountant General. P.W. Remittances—III Other Remittances (b) items adjustable by P.W. account towards cost of tender documents.

3) ప్లానులు మరియు స్పెసిఫికేషన్‌లతోపాటు టెండర్ డాక్యుమెంటులను ఈ క్రిందిసంతకందారుని కార్యాలయంనుండి పైన తెల్పిన తేదీలలో ఏ పని దినము లోనయినా పొందవచ్చును. టెండరుదార్లకు ఇవి పోస్టుద్వారా పంపబడవు.
4) దరావతు సొమ్మును 6 వ కాలములో చూపిన ఎగ్జిక్యూటివు ఇంజనీర్ (ఆర్ & బి) డివిజన్ పేర్న ఈ క్రింది హెడ్ ఆఫ్ అకౌంట్‌నకు చెల్లించవలెను. చెక్కులు అంగీకరించబడవు.

హెడ్ ఆఫ్ అకౌంట్ :– "K" Deposit and advances (b) deposits not bearing interest 843 Civil Deposits Security Deposit amount towards EMD.

5) అదనపు సెక్యూరిటీ డిపాజిట్ మరియు దరిమిలా సెక్యూరిటీ డిపాజిట్ క్రింద బిల్లులనుండి 7½ శాతము రాబట్టుకొనబడును.

(సం) వి. నాగభూషణరావు,
బి.ఇ., డి.బి.బి.ఎస్ సి.ఎం.బి.ఇ.
పర్యవేక్షక ఇంజనీర్
(ఆర్ & బి) సర్కిల్, కరీంనగర్.

DIPR No. 2522/Ad.I/C2/84

అదిలాబాద్‌లో తీవ్ర పోటీ

శేష పేజీ

అంతయు కాంగ్రెసుకు మద్దతు ఉన్నట్లు ఓటర్లు తెల్పుచున్నారు. ఇక్కడ ఓటర్లు మొత్తము 1,08,961 ఇక ఎవరు గెలుస్తారు

ఇండిపెండెంట్లుగా నున్న యం. పి. సాజిద్ ఖానాపూర్ సర్పంచ్ పదవికి పోటీ చేసి వాడి పోయారు. వారు మొదట కాంగ్రెస్ వారే కాని అభ్యర్థి నర్సింహారెడ్డికి టికెట్ ఇవ్వనిచో తాను కాంగ్రెసుకు మద్దతు నివ్వబోవనని తెల్పుచున్నారు. మైనారిటి ఓట్లు మొత్తము 95,000 కలవని తాను ఓడిపోయినా ఫర్వాలేదు కాని శ్రీ జె. నర్సింహారెడ్డిని మాత్రము గెలిపించవని నర్సింహారెడ్డి జిల్లాకు ఎటువంటి అభివృద్ధి పనులు చెయ్యలేదని తెల్పుచున్నారు.

మైనారిటి వర్గం ఇంటింటికి ప్రచారం చేస్తున్నారు. దీనితో కాంగ్రెసుకు కొంత నష్ట తరము కావచ్చు. ఇక నాకూరి ముకైశ్వర్‌సింగ్ ఎన్నోసార్లు ఉప్పింటికి నామినేషను వేయుటను పరిశీలించి కాని గెలవటము దుర్లభం. నిర్మల్ పూర్ లో తెలుగుదేశము పట్లు దీల్చవచ్చు. సోజిత్ గారికి మాజీమంత్రి శ్రీ జి.వి. సుదాకర్ రావు అండదండలు ఉన్నట్లు తెలుస్తుంది. శ్రీ నర్సింహారెడ్డి ఇంత వరకు ఆదిలాబాద్ జిల్లాకు ఎటువంటి ఉపయోగాలు చెయ్యలేదని తుదికి అతను వ్యాపారములోనే తాను నిమగ్నమై యుండేవాడని రాబట్టిన కేంద్ర నిధులు ఈ జిల్లాకు రాలేదని వారు ఇంటింటికి ప్రచారము చేస్తున్నారు.

శ్రీ జి. నర్సింహారెడ్డి అభ్యర్థిగా కాక కాంగ్రెస్ పార్టీని తాను ఎంపిక చేసుకొన్నట్లు, దేశంలో సుస్థిర ప్రభుత్వము ఉండాలంటే కాంగ్రెస్ పార్టీ మాత్రమే నని ప్రతి పథకము ఓట్లను నుండి విడిపోయిన మత్స్యలాంటివి అని ప్రజలు తెల్పుచున్నారు. అత్యధికముగా ఈ జిల్లాలో కాంగ్రెస్‌కు అనుకూల పవనాలు వీస్తున్నాయి. శ్రీ జి. నర్సింహారెడ్డి గత 10 సంవత్సరములకాలములో ప్రజల్లోకి రాలేదు కాని ఇటీవల ఈ జిల్లాలో వరదవచ్చిన కారణంగా ప్రతిపల్లె పల్లెకువెళ్లి ప్రజలను పరామర్శిస్తూ వచ్చారు ఆదికారులతో ప్రజలకు కావల్సిన సహాయము అందచేయించారు. కొందరు అధికారులు ప్రజల డబ్బును దుర్వినియోగం చేయగా దర్యాప్తు చేయించేట్లు చూశారు. (వి)

భారత తంతి తపాలాశాఖ

ఈ క్రింది పనులకుగాను ఏ అండ్ టి సివిల్ విభాగం, పి.డబ్ల్యు.డి. సి.పి.డబ్ల్యు.డి ఎం.ఇ.ఎస్, రైల్వేలకు చెందిన అర్హులైన కాంట్రాక్టర్ల నుండి సీలువేసిన టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సి & టి సివిల్ విభాగం II, హైదరాబాద్–27 వారిచే 26-12-84నాడు మ. 3 గం.ల వరకు అందుకొనబడి, సదరు టెండర్లు అదేరోజు మ. 3-30 గం.లకు తెరువబడును. 1) కపిల తీర్థం రోడ్, తిరుపతిలో తపాలా సిబ్బంది క్వార్టర్ల నిర్మాణం, సబ్ హెడ్ ఫ్యాక్టరీ తయారీ ప్యానల్ తలుపులు సరఫరా అంచనా ఖరీదు రు 1,05,000 3) ఆర్.టి.టి.సి. గచ్చిబౌలి, హైదరాబాద్ వద్ద కల్వర్టు పొడవును హాస్టల్ బ్లాకు (నార్త్ బ్లాకు) వరకు అప్రోచ్ రోడ్ ఏర్పాటు చేయుట. అంచనా ఖరీదు రు. 1,04751లు. జాబితాలో నున్నట్లు నిదర్శనం. ఇటీవలి ఇన్‌కంటాక్సు క్లియరెన్స్ సర్టిఫికేటు ఇంతవరకు కల్గి వుండిన యెడల వివరాలతో పాటు ఇంజనీర్–ఇన్–చార్జిచే సంతకం చేయబడిన అనుభవం సర్టిఫికేటును దాఖలుపర్చి, ఒక్కొక్క దానికి రు. 52 వంతున చెల్లించి (తిరిగి యివ్వబడదు) నిబంధనలు మరియు టెండరు ఫారములు 24-12-84నాడు మ. 3 గం.ల వరకు పొందవచ్చును. రు. 6 లక్షల విలువగల యెడలంటి పనులకు నిర్వహించిన కాంట్రాక్టర్లు టెండరు దాఖలుచేస్తే వారికి అర్హులు.

davp 710(1034)84

దక్షిణ మధ్య రైల్వే

డివిజనల్ ఇంజనీర్ / కన్‌స్ట్రక్షన్ I /
సికింద్రాబాద్ వారి

టెండరు నోటీసు నెం. 6/84 of 29-10-84 నకు

సవరణ నెం. 2

పని పేరు, సుమారు విలువ దరావతు సొమ్ము డిపాజిట్ మరియు టెండర్లు అందుకొను ఖరారు తేది వగైరా ఈ క్రింద వివరించిన విధంగా సవరించబడినది.

పని పేరు	సుమారు విలువ	డిపాజిట్ చేయవల్సిన దరావతు
1. సనత్ నగర్ వద్ద (1 వ జతలో III స్టేజి నకు) గూడ్స్ కాంపెక్స్ నందు అదనపు పొడుగులు ఏర్పాటు చేయుట. గూడ్స్ ప్లాట్ ఫారం నెం 1 ను పొడిగించుట మరియు కవర్ ఏర్పాటు చేయుట.	రూ. 24 లక్షలు	రూ. 20,000

పై పనికిగాను టెండర్లు అందుకొను ఆఖరు తేదిని చీఫ్ ఇంజనీర్ (కన్) ఎస్. సి. రైల్వే, సికిందరాబాద్ కార్యాలయంలో తేది 2-1-85 ఉ. 11 గం. వరకు పొడిగించబడినది టెండరు ఫారములను ఈ క్రింది సంతకందారుని కార్యాలయం నుండి 1-1-85 నాడు సా. 5 గం. వరకు స్వయంగానూ, తేది 26-12-84 వరకు పోస్టు ద్వారానూ పొందవచ్చును. టెండర్లు తేది: 2-1-85 ఉ. 11.00 గం.కు తెరువబడును. దరావతు సొమ్ము డిపాజిట్టు తేది: 1-1-85 మ. 2.30 గం.లోగా చెల్లించవలెను.

ఇతర నిబంధనలలో ఎలాంటి మార్పులు లేవు.

చీఫ్ ఇంజనీర్ (కన్‌స్ట్రక్షన్)
దక్షిణమధ్య రైల్వే, సికిందరాబాద్.

Pub 524/84-85.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad - 29.
Editor: S. Radha Krishna. Phones: 36992, 33867.

అదిలాబాద్ సీటుకోసం కాంగ్రెస్ దీక్ష

కర్నూల్ డిసెంబరు 7 కొన్నవి.

కాంగ్రెసు పుట్టి కెరిగినప్పటి నుండి అదిలాబాద్ జిల్లా మెంటు ప్రాంతము కంచుకోటగా ఉంది. ఈ జిల్లాలో కాంగ్రెసు తెలుగు దేశము మధ్యనే గట్టి పోటీ జరుగుచున్నది. ఈ జిల్లాలో చతుర్ముఖ పోటీ జరుగుచున్నది. కాంగ్రెసు అభ్యర్థి శ్రీ జి. విశ్వనాథ్ రెడ్డి మాజీ పార్లమెంటు సభ్యుడు; తెలుగుదేశం అభ్యర్థిగా శ్రీ సి. మాధవరెడ్డి ఇండిపెండెంట్లుగా శ్రీ ఎం. ఎ. నాథ్ లి శ్రీ టాకార్ముకేశ్వర్‌సింగ్ పోటీ చేస్తున్నారు.

ఆదిలాబాద్ జిల్లా రాజకీయాలన్నియు కర్నూల్‌లోనే పుట్టి కెరిగినవనవచ్చు ఒకప్పుడు మాజీ మంత్రి శ్రీ పి. నర్సారెడ్డి కర్నూల్ నియోజకవర్గము ఇతని ద్వారా ఈ జిల్లా మొత్తము కాంగ్రెసు కంచుకోటగా వుండేది. మేనుకూరి కిష్టయ్య (ఐ) కాంగ్రెసు అభ్యర్థి శ్రీ పోదుపు రెడ్డి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ పి. నర్సారెడ్డి మధ్య గట్టి పోటీ జరిగి పి. నర్సారెడ్డి ఎన్నికయ్యారు. పి. నర్సారెడ్డి మరణానంతరం కాంగ్రెసు (ఐ) అభ్యర్థి శ్రీ కిష్టయ్య కర్నూల్ నియోజకవర్గము నుండి పోటీ చేసి ఎన్నికయ్యారు. కాంగ్రెసు (ఐ) అభ్యర్థి శ్రీ కిష్టయ్య మధ్యనుకూడ అధికంగా ఉండుటంచే విస్మరించుచున్నారు. ఈ తాలూకా మొత్తం ఓట్లు 1,06,240.

ఇక కర్నూల్ నియోజకవర్గ సమితి అధ్యక్షులు శ్రీ కె. వి. నర్సారెడ్డి అధ్యక్షులుగా పదవి చేపట్టిన నాటి నుండి పార్టీలో బాగా బొచ్చుకొని పోవటము, శ్రీ రెడ్డిని డీకొట్టడము వీరికి మాత్రమే రించుచున్నారు. ఇక అంబాజి జాదవ్ చేతనైనంత. ఇప్పుడు కర్నూల్‌లోని 97 సర్పంచులలో 60 మంది సర్పంచులు కాంగ్రెస్ వారే కావున నిర్మలోని పల్లె ప్రాంతాలలో కాంగ్రెస్ ప్రచారము జోరుగా సాగుచున్నది.

మదోల్ తాలూకాలో గత 15 సంవత్సరం నుండి ఎం. ఎల్. ఎ. గా గెలుపొందుతూ ఉన్నారు. శ్రీ గడ్డెన్న వీరికి అక్కడి ప్రజలను ఎలా ఆకట్టుకోవాలో బాగా తెలుసును. ప్రస్తుతము కాంగ్రెసులో వీరిపై కారాలు మిరియాలు నూరేవారు ఎందరో ఉన్నను అభ్యర్థి కృషికి విస్తృత ప్రచార చేస్తున్నారు. ఇక సమితి అధ్యక్షులు శ్రీ బాపురావ్‌కు గడ్డెన్నకు కొద్దిగా బేధాభిప్రాయాలు ఉన్నవి. అయినా వాటిని ఇప్పుడు కదిపివ్వటంలేదు. ఇక ఇక్కడ దాసెట్టి దిగంబరరావ్ కూడ కాంగ్రెస్ వారే, ఇక్కడి మొత్తం ఓటర్లు 1,09,778 కలరు వీరు ఎక్కువ కాంగ్రెసు (ఐ) కాంగ్రెస్‌వైపే మొగ్గు చూపుచున్నారు

ఇక ఖానాపూర్ తాలూకాలో అత్యధికులు గిరిజనులు ఈ తాలూకాలో ప్రచార సారథ్యం సమితి అధ్యక్షులు శ్రీ జి. నారాయణ రెడ్డి మరియు శ్రీ అంబాజి జాదవ్ తీసుకున్నారు. ఈ తాలూకా కేంద్రంలో అత్యధికులు తెలుగుదేశం వారే కావి సర్పంచులు ఎక్కువగా కాంగ్రెస్ వారే. కొన్ని గ్రామంలు ఇతరులకు ఇచ్చిన రోడ్డు కాని లేని కొన్ని గ్రామాలుంగా పూర్ సర్వదినంలు లాంటివి ఉండగా అభ్యర్థికులు ఈ ఎన్నికలను జరిపిస్తున్నారు. ఇక అంబాజి జాదవ్ కేవలము ఉట్నూరు తాలూకాలోనే అంటి కొంటున్నారు. ఈ తాలూకాలో ఎప్పుడు లేని కాంగ్రెస్ పార్టీ నుండి కాని తెలుగుదేశం నుండి కాని బలమైన అభ్యర్థులు లేరు. తెలుగుదేశం నుండి వి. కె. ప్రభాకర్ హాజరయిన ట్లు వేయించే వారు అయినా ఇక్కడ మాత్రం వారు ఉండటంలేదు. వీరు మాదివరెడ్డి వెంటనే తిరుగుతుండటంచే ఇక్కడి కాంగ్రెస్ పార్టీ గాని తెలుగు దేశము ప్రచారము మందకొడిగానున్నది. ఇంతవరకు ఇక్కడి ప్రచారము ఇంకా ఏ పార్టీ పుంజుకోలేదు. ఈ తాలూకాలో మొత్తము ఓటు 90,967 కలరు.

ఇక ఆసిఫాబాద్ మొత్తం కొమ్రంభీం. ఇక్కడి జిల్లా కమ్యూనిస్టులకే ఉన్నది ఇక్కడి మాజీ ఎం. ఎల్. ఎ. శ్రీ జి. మల్లేశ్ మరియు సమితి అధ్యక్షులు శ్రీ గిడ్డాం ప్రచార సారథులుగా నున్నారు. ఈ తాలూకాలో గిరిజనులు అధికముగా నున్నారు. గిరిజనులో మాత్రమే అమ్మవైపు పానుభూతి అధికముగా నున్నట్లు అంచనా వేస్తున్నారు. ఇక్కడి మొత్తము ఓట్లు 112418 కలరు.

సిర్పూర్ తాలూకాలో కూడ అత్యధికులు కొమ్రంభీం. ఈ తాలూకాలో ప్రచారము చేస్తున్న కేంద్ర మంత్రి శ్రీ కె. వి. నారాయణ్ తెలుగుదేశమునకు పాల్పడ్డ మొత్తము ఓట్లు 1,12,418 కలరు.

ఇక్కడి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కె. వి. నారాయణ రావు ఘంటా పథముగా చెప్పుచున్నారు ఇక మాజీ మంత్రి కె. వి. కేశవులు బాబు ఈ తాలూకా కాంగ్రెస్ తరపున విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఈ నియోజక వర్గం లోని మొత్తం ఓట్లు 99999 మంది కలరు ఇక్కడ బాడ గిరిజనులు అధికముగా నున్నారు వీరంతా కాంగ్రెస్‌కు వద్దకు తెల్పుచున్నారు

ఉట్నూర్ తాలూకాలోమొత్తంఎక్కువ భాగం గిరిజనులే. ఇక్కడి గిరిజన నాయకుడైన శ్రీ భగవాన్‌జి ఇంకా ఎన్నికల్లో దిగ లేదు తెలియస్తుంది. వీరి బి. జె. పి నాయకులు ఇక్కడి అంబాజి జాదవ్‌కన్నా వీరికే అధికంగా వేరు ప్రభ్యాతులు ఉన్నారు. అయినా గోండులందిరును అమ్మవైపే మొగ్గు చూపుతున్నారు.

ఇక బోథ్ నియోజక వర్గంలో పల్లె వాసులంతా అమ్మవైపు ఉన్న ఇక్కడి కమ్యూనిస్టులు అధిక ప్రాధాన్యతను చూపుచున్నారు ఇక్కడి కాంగ్రెస్ ప్రచార సారథులుగా కేశవరావు (సం. ఎల్. ఎ) ఇక ఈ తాలూకా జిల్లా ఎ. పి. అధ్యక్షులు శ్రీ మధుసూదన్ రెడ్డి. వీరి సమితి అధ్యక్షులుగా ఎన్నికై కాంగ్రెస్‌కు ఉండి తన్నతి తెలుగుదేశం చేతులు కలిపి జిల్లా పరిషత్ అధ్యక్షి పదవిని దక్కించుకొన్నారు. తర్వాత నాదెండ్ల దిక్కు ఫిరాయించారు. వీరు తెలుగుదేశం టికట్టు కొరకు ప్రయత్నించి విఫలమైనారు. అందుకుగాను ఇతను కాంగ్రెసు వైపే మొగ్గు చూపుకున్నారు వీరికి ఇంకా భయము కూడా ఉంది ఇక వేరే తాను కాంగ్రెసు అంటే దండగా ఉండ గలదో తమకు చైర్మన్ పదవి దక్కక పోవచ్చునని అందుకుగాను ఇక్కడి కూడా కాంగ్రెసు అధిక ప్రాధాన్యత నున్నది, మొత్తం ఓటు 8,940.

ఇక అదిలాబాద్‌లో ప్రచార క్రమము కులుగా తెలుగుదేశమునకు సత్యపాల్ రెడ్డి తప్ప ఇంకా చెప్పుకో తగ్గ వ్యక్తి ఎవ్వరు లేరు వీరు మొన్న మొన్ననే రాజకీయాల్లోకి దిగారు. అదిలాబాద్ జిల్లా తెలుగుదేశము ఉపాధ్యక్షులుగా చేజిక్కించుకొన్నారు. శ్రీ వామన్ రెడ్డి మొదట ఇండిపెండెంట్‌గా గెల్చి తెలుగు దేశములో చేరి తర్వాత నాదెండ్ల వర్గంలో చేరారు ఎస్. టి. ఆర్. కు ముద్దుల మేనల్లుడుతో ఇతనిని పిరాయించువారు ఘనత దక్కిన కారణముగా వీరిని తెలుగు దేశంవారు ఎక్కువగా ఉపయోగించు కోవటములేదు.

కాంగ్రెస్ తరపున కిదాన పరిషత్ అధ్యక్షుడు శ్రీ మురళీధర్ మాజీ ఎం. ఎల్. ఎ. శ్రీ చందుపట్లి రెడ్డి మున్సిపల్ చైర్మన్ లక్ష్మణ్‌రావు ఇవరు పోటీదారులుగా ఉన్నారు. ఈ పట్టణములో

(2 వ పేజీ చూడుడు)

హెలికాప్టర్ వాడకానికి యు. పి. ముఖ్యమంత్రికి అనుమతిపై విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 17:

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావుకు హెలికాప్టర్ కేటాయించటానికి నిరాకరించిన ఎన్నికల కమిషన్ ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బనారసీదాస్ తివారీకి హెలికాప్టర్ ఇవ్వటానికి అనుమతించడంలో అంతరార్థమేమిటని సర్వత్ర విమర్శలు చెలరేగుతున్నాయి. ఉత్తర ప్రదేశ్ ఎన్నికల కమిషనర్ శ్రీ టి. ఎన్. శేషన్ ఈ విషయమై ఇచ్చిన వివరణ ప్రకారం ఆ రాష్ట్రంలో ఎన్నికల ప్రచారానిక

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు : 1938 1972

గంటల పంచాంగం

శ్రీ రక్తాక్షనామ సం. మార్గశిర బ. : ఏకాదశి మంగళవారం

1984 ఫ సం. డిశంబరు 18 : మంగళవారం బ. ఏకాదశి : రా 1-14. చిత్రా : మ. 10-28. వర్జ్యం : మ 3-42 మొదలు 5-12 వరకు.

1984 వ సం. డిశంబరు 19 బుధవారం. బ. ద్వాదశి : రా. 10-58. స్వాతి : మ. 8-53. వర్జ్యం : మ. 2-07 మొదలు 3-37 వరకు

ఒరులేయవి యొనరించిన నరవరు యప్పియము తనమనంబునకిగు దా
వొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్

[మహాభారతము]

శ్రీ రక్తాక్షనామ సం మార్గశిర బ. : ఏకాదశి మంగళవారం

జయవర్ధనె ప్రతిపాదనలు

శ్రీలంక అధ్యక్షుడు శ్రీ జయవర్ధనె తమ పార్టీ యొక్క వార్షిక సమావేశంలో మాట్లాడుతూ శ్రీలంకలోని తమిళుల సమస్య ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా పరిష్కారంకావాలని సూచించారు. అంటే, తమ పార్టీవారు తయారుచేసిన శాసనాలనీ, చట్టాలనీ ప్రజల ముందువుంచి వాటిని ఆమోదింపచేసుకోవడానికి ప్రయత్నిస్తారన్న మాట. వీటి ప్రకారం శ్రీలంకలోని ప్రతి జిల్లాలోనూ, ప్రతి రాష్ట్రంలోనూ మండలులు నెలకొల్పబడతాయి. ఇవికాకుండా రెండవ కేంద్ర శాసనసభ ఒకటి వేరే నెలకొల్పబడుతుంది. జిల్లా మండలులకి జనాభాని బట్టి సభ్యులు ఎన్నిక కాగలరు. ఈ మండలులు చాలా వరకు స్థానిక స్థాయిమీద పనిచేస్తాయి. రెండు లేదా అంతకన్నా ఎక్కువ జిల్లా మండలులు కలిసి ఒక రాష్ట్ర మండలిని స్థాపించుకొనగలవు. ఇదే గనుక జరగాలంటే మండలుల నిర్ణయాన్ని వోటర్లు ఆమోదించడం అవసరం అవుతుంది. జిల్లా మండలాలకి రాష్ట్ర ముఖ్యమంత్రులు అధ్యక్షులుగా వుంటారు. ఇక రెండవ కేంద్ర శాసనసభకి చెందిన వారికి మొదటి కేంద్ర శాసనసభకి చెందినవారితో సమానంగా కొన్ని హక్కులు వగయిరావుంటాయి. ఈ హక్కులు మొదటి కేంద్ర శాసనసభకి ఉన్న హక్కుల కన్నా కొంచెం తక్కువగా వుంటాయి. రెండవ శాసనసభ సూచనలని మొదటి శాసనసభవారు ఆమోదించనక్కరలేదు. ఈ రెండవ శాసనసభకి "కౌన్సిల్ ఆఫ్ సేట్" అనే పేరు పెట్టారు. ఇందులో సభ్యులుగా ఉండేవారు మూడు సంఘాలలో సభ్యులుగానియమించబడతారు. ఒక సంఘం రాష్ట్రాలూ, జిల్లాలూ మధ్య సంబంధాలనీ, రెండవ సంఘం జాతి సమైక్యతనీ, మూడవది ఆర్థిక, సాంఘిక వ్యవహారాలనీ గురించి అనుశీలన జరుపుతూ ఉంటుంది. దీని నంతటినీ బట్టి శ్రీ జయవర్ధనె తమదేశంలో చెలరేగిన సందిగ్ధతనాన్ని లోతుగా అనుశీలింపజేసి తగిన పరిష్కారాన్ని తెలుసుకోవటానికి ప్రయత్నిస్తున్నారని వూహించవచ్చు. "మేము ఒక సింహళ బౌద్ధుల దేశం వారము" అన్నారు ఆయన. "అయితే మా సింహళులలోనే కొందరు దేశంలో శాంతి నెలకొనటాన్ని వ్యతిరేకిస్తున్నారు" అని కూడా అన్నారు ఆయన. సింహళులే కాదు తమిళులు కూడా శాంతిని వ్యతిరేకిస్తున్నారని అనుకోకతప్పటం లేదు. వీరి శాంతం పదికీ ఇరవైకీ మధ్య ఉంటుంది. వీరు తమ భాష, సంస్కృతి-వీటి పట్ల గాఢాభిమానాలు ప్రకటించటం ప్రశంసనీయమే కాని దౌర్జన్య వాదానికి దిగటం ఏ మాత్రం హర్షణీయం కాదు. హింస ద్వారా కొన్ని సమస్యలకి తాత్కాలికమైన పరిష్కారాలు రావచ్చు కాని చివరికి మేలుకన్నా కీడే ఎక్కువ జరుగుతుంది. శ్రీ జయవర్ధనెని ఒకప్పుడు సర్దార్ వల్లభాయ్ పటేల్‌తో పోల్చేవారు. ఆయన తన ఈ పేరుని నిలబెట్టుకొనే విధంగా విశాలమయిన దృష్టితో, ఔదార్యంతో నడుచుకొని తమ దేశాన్ని పీడిస్తున్న సంక్షోభాన్ని తొలగించటానికి దోహదాలు కల్పించగలరని ఆశించాలి.

రాజమండ్రిలో పెరుగుతున్న ఎన్నికల ప్రచారం

రాజమండ్రి. డిశంబరు 17 : రాజమండ్రి లోక్‌సభ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం పెరుగుతోంది. ప్రజల ఉత్సాహంకూడా పెరిగింది.

ప్రతిపక్షాలలో కాంగ్రెసు (ఐ), తెలుగుదేశం పెండాలు, వ్యాపార్లు కత్తులు దూసుకుంటున్నాయి.

పట్టణంలో ముఖ్యమైన ప్రదేశాలలో శ్రీమతి ఇందిరాగాంధీ, శ్రీ ఎన్. టి. ఆర్. పెద్దసైజుఫోటోలు ప్రజలను ఆకర్షిస్తున్నాయి. ఉదయం 6 గంటలకు మొదలై అర్ధరాత్రి వరకు ఇరు పార్టీల ప్రచారం జోరు పెరిగిస్తున్నది.

కాంగ్రెసు (ఐ) అభ్యర్థి శ్రీ ఎస్. వి. వి. బి. కె. సత్యనారాయణరావు పాదయాత్రలు చేస్తున్నారు. మున్సిపల్ చైర్మన్ శ్రీ ఎ. వి. రెడ్డి పట్టణ కాంగ్రెసు (ఐ) అధ్యక్షుడు శ్రీ సి. హెచ్. అప్పారావు మాజీ మంత్రి (శ్రీ కే. వీరారావు, డాక్టర్ ఎస్. సత్యనారాయణ, శ్రీ అల్లు వీరి శాంతయ్య ప్రభృతులు ఆయన వెంట వుంటారు.

రెండు పార్టీల వారు ఆకర్షణీయంగా ఎన్నికల ప్రచార కార్యాలయాలను ప్రారంభించారు.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి (శ్రీ జి. రాజేంద్రప్రసాద్ పర్యవేక్షణలో తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచారం ఊపు అందుకున్నది.

కాంగ్రెసు(ఐ) ఎన్నికల కార్యాలయం దగ్ధం

కడియం బిడ్డివద్ద కాంగ్రెసు (ఐ) ఎన్నికల కార్యాలయాన్ని ఎవరో అగుల పెట్టారు (శ్రీమతి ఇందిరాగాంధీ 20 అడుగుల కటౌట్. వర్షానికి బూడిదయ్యాయి. 5 వేల రూపాయల నష్టం జరిగిందని అంచనా.

తెలుగుదేశం కార్యకర్తల ప్రోత్సాహంతో ఈ దహనకాండ జరిగిందని యువజన కాంగ్రెసు (ఐ) నాయకుడు ఆరోపించారు. (వి)

7వ ప్రణాళికలో ఆర్. టి. సి. భవిష్యత్తు

3

[గతసంచిక తరువాయి]

గత నాలుగు సంవత్సరాలుగా సంస్థ గురించి అవుతున్న ఆర్థిక నష్టాలనుబట్టి చూస్తే ప్రయాణీకుల సౌకర్యం కోసం ఆధునిక బస్సు స్టేషన్లూ, షెల్టర్లు నిర్మించడం పెద్ద విశేషమే. 5 కోట్లకు మించిన వ్యయంతో 60 ఆధునిక బస్సు స్టేషన్లు, కోటి రూపాయల ఖర్చుతో 75 షెల్టర్లు నిర్మించడం జరిగింది. 8 కోట్ల వ్యయంతో మరో 40 బస్సుస్టేషన్ల నిర్మాణం వివిధ దశల్లో వుంది. ఒకటి డిస్ట్రిక్ట్ కేంద్రాల కోసం, మరొకటి సిటీ సర్వీసుల కోసం - రెండు బస్సు వెర్కిషాప్‌లు సికింద్రాబాద్‌లో నిర్మాణంలో వున్నాయి

అట్లాగే జంటనగరాలలో మరో మూడు బస్సు వెర్కిషాప్‌లూ, విజయవాడ, గుంటూరు నగరాలలో అత్యాధునికమైన బస్సు స్టేషన్లు నిర్మాణం కోసం పెద్దగా ప్రయత్నాలు జరుగుతున్నాయి

ఎప్రిల్ 1985 నుంచి ప్రారంభం కానున్న ఏడవ పంచవర్ష ప్రణాళికలో మరో 3 000 బస్సులు పెంచవలసి వుంది, వున్న రూట్లలో అదనపు సర్వీసులు తప్పనిసరి కావడానికి 2 వేల బస్సులూ, కొత్త రంగాల్లో జాతీయం చేసుకునే రూట్లలో వెయ్యి బస్సులు అవసరం అవుతాయి. ఈ విధంగా బస్సుల సంఖ్య మొత్తం 10 వేలకు పెరుగుతుంది. ఉత్తరాంధ్ర జిల్లాలైన విజయనగరం, శ్రీకాకుళం మినహా తొంభైశాతం రాష్ట్రం మొత్తం రవాణా జాతీయం చేయబడినప్పటికీ 2 వేల బస్సులకు పైగా ప్రైవేటు ఆపరేటర్ల చేతుల్లోనే వుంటాయి.

పదహారుకి కిలోమీటరు దూరంలో బస్సులు నడిపేందుకు వీలుగా వున్న ప్రతి గ్రామానికి బస్సు వేయడానికి సంస్థ కృషి చేస్తోంది. ఈ విధంగా బస్సు సౌకర్యం లేని 7,500 గ్రామాలలో చాలా ఎక్కువ గ్రామాలకు ఆర్థిక సామాజిక విస్తరణకు దగ్గర చేయడం జరుగుతుంది. పాంబస్సుల స్థానే 4500 కొత్త బస్సులనూ ప్రణాళిక ముగింపు లోగా-ప్రవేశపెట్టే పాత బస్సుల సంఖ్యను అతి తక్కువ చేయాలనే ప్రతిపాదన చేయబడింది.

అప్పటికి జిల్లా తాలూకా కేంద్రాలూ, చిన్న పట్టణాలు ఆధునిక బస్సు స్టేషన్లు కలిగి వుంటాయి. జంటనగరవాసులు దూర ప్రయాణాల బస్సుల కోసం గౌరిగూడా కేంద్ర బస్సుస్టేషన్ వరకూ వెళ్లనవసరం లేకుండా-బస్సుల రాకపోకలను నాలుగు వెర్కిషాప్‌లలో విభజించడం జరుగుతుంది. రాయితీలతో, కూడిన తరుగు ప్రయాణం టిక్కట్లు (ముఖ్యంగా పిల్లలకి సీజన్లలో) అన్ అక్రమపెనిడీ పార్సిలు సర్వీసులు, టూరిస్టు టిక్కట్లూ ప్రవేశపెట్టడం మొదలైనవన్నీ అలోచనలో వున్నాయి.

సంస్థ యొక్క పరిధులూ, కార్యకలాపాలు ఈ విధంగా విస్తరించడంతో దాన్ని సమర్థంగా నిర్వహించడానికి-సంస్థను చిన్న చిన్న భాగాలుగా చేయవలసిన అవసరం కనిపిస్తోంది. ఇది సాహసంతో కూడినపనే అయినా ప్రయాణీకుల అవసరాలను బట్టి యీ చర్య తప్పనిసరి కావచ్చు.

సంస్థ యొక్క ఈ విస్తరణ కార్యకలాపాలతోనూ మెరుగైన బస్సు సర్వీసులతోనూ ప్రజల్ని ఉత్సాహ పరచాలంటే, ప్రస్తుత పరిస్థితులు యింకా మెరుగుపడాలి, ముఖ్యంగా వేళకి సర్వీసులు తిప్పడం. పరిశుభ్రత పాటించడం మర్యాదా ప్రవర్తన గణనీయంగా పెంచుకుంటేనే బస్సు ప్రయాణం పొందడం సాధ్యం కాదు, ఈ విషయాల్లో సిబ్బందికి తమ లోటుపాటులేమిటో తెలుసు. భవిష్య కాలంలో వాటిని అధిగమించి ఇతోధికమైన సేవను ప్రజలకు అందించగలమన్న విశ్వాసమూ వుంది

సంస్థ ఆశయాలూ, సంస్థమీద ప్రజలు పెట్టుకున్న ఆశలూ మరో ముఖ్యమైన అంశంమీద కూడా ఆధారపడివున్నాయి. అని చారిణంత మూలధనంలభ్యంకావడం. 1980-82లో కలిగిన ఆర్థిక ఒడుదొడుకుల దెబ్బ నుంచి తన అంతర్శక్తిని సమీకరించి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న తరుణంలో కొత్త ఆర్థిక వత్తిళ్ళను ఎట్టుకుంటూ ప్రయాణీకుల సౌకర్యాల కోసం ప్రణాళికలు అమలుపెట్టే స్థితిలో సంస్థలేదు. ఎడవ ప్రణాళిక యొక్క ఆర్థిక ప్రయోజనాలు అస్థిరంగానూ సందిగ్ధంగానూ వున్నాయి.

అరవ ప్రణాళికలోని లోటుపాటులు బట్టి చూస్తే-సంస్థ చేసిన పొదుపు, వ్యయం మీద సాధించిన అదుపు... ఈ రెంటి సత్ఫలితాలూ నిర్ణయంగా పెరిగిన సిబ్బంది జీతభత్యాల వద్దలో కొట్టుకుపోతుంది. సిబ్బంది సంఖ్యలో పెద్దగా పెంపు లేకపోయినా వారిమీద అయిన ఖర్చు 1980-81 సంవత్సరం కంటే 1983-84 సంవత్సరంలో 75 శాతం పెరిగింది. ఈ పెరుగుదలలో ఈ సంవత్సరం పెంచవలసిన జీతభత్యాల రెక్కలు తీసుకోలేదు. ఈ మొత్తం 5 కోట్లు మించుతుంది. భవిష్యత్తులో చమురు, డీజిలుగాల ధరల్లో పొదుపు చాలా పరిమితం. ప్రభుత్వపట్టాల పరిధిలో అదర్శ ఉద్యోగదాతగా ఈ సంస్థ నిలబడాలి గనక ఇక్కడే అనవసరపు ఖర్చులు టవర్ హెడ్ బార్జీలతో అధికమవుతుంటాయి. అంటే ఈ సంస్థను ప్రైవేటు బస్సు ఆపరేటర్లతో పోల్చడం సరికాదు. భార్జీలను తగ్గించి మేలుకు పెంచో. సిబ్బంది ఉత్పాదకతకి అధికారంగా వృద్ధిపరిచో లేక ఈ రెంటినీ జరపరిచో ఈ వత్తిడిని తట్టుకోవాల్సిందే.

అనేక రాజకీయ కారణాల వల్ల టికెట్ భార్జీలు తరచూ పెంచడం సాధ్యంకాదని వేరేగా చెప్పనవసరం లేదు. సిబ్బంది ఉత్పాదకత శక్తి పెంచడం కూడా అంటే ప్రస్తుత పరిస్థితుల్లో ఈ నినాదం సిబ్బందికి నచ్చదు. ఏడవ ప్రణాళికలో ఈ అంశానికి ఎంత ప్రాధాన్యత యిచ్చినా సాధించడం కష్టమే అవుతుంది. ప్రభుత్వసేవలో సంస్థ యొక్క నిమగ్నత, నాణ్యత ఏ స్థాయిలో వున్నా ఆపరేషన్ ఖర్చుల విషయంలో ప్రైవేటు యాజమాన్యంతో పోటీపడలేదు. ఎంచేతంటే-లేబరు రట్టాలు, సామాజిక బాధ్యతలు, రాజకీయ వత్తిడిలు. ప్రయాణీకుల అశలు మొదలైన అంశాల పరిధిలో నడిచుకుంటూ ఆదర్శ ఉద్యోగదాతగా సంస్థ తన మనుగడ సాగించాలి

అభివృద్ధి చెందిన దేశాల్లో...

రవాణా వ్యయం బడ్జెట్‌నుంచి భర్తీ చేయబడుతుంది. దీనికో సబబైన వాదన కూడా వుంది. పబ్లిక్ ట్రాన్స్‌పోర్టుని ప్రోత్సహించడం ద్వారా ఇందన వనరుల మీద వత్తిడి తగ్గుతుంది. పరిసరాల కాలుష్యం తగ్గుముఖం పడుతుంది జీవన నాణ్యత పెరుగుతుంది

ఇప్పుడిప్పుడే ఆర్థికవృద్ధి నిదుతున్న భారతదేశంలాంటి దేశంలో అది సాధ్యపడదు. అట్లాగే-ఉత్పాదక శక్తిలో ఉదయం లేకుండానో, యింకా గగ్గుముఖంతోనో ప్రవర్తిస్తూ జీతాల బిల్లుని పెంచడమే ధ్యేయంగా పెట్టుకుంటే- బంగారు గుడ్డు పెట్టే బాతుని చంపుకుంటున్నామని సిబ్బంది కూడా గుర్తించాలి.

ఈ రెండు సమస్యలూ తృప్తికరంగా పరిష్కరించ బడకపోతే...

ప్రణాళికాబద్ధమైన భవిష్యత్ మార్గం తొక్కడమో, మనుగడకోసం పోరాడేరోడ్డు మీదే ప్రయాణం సాగించడమో తరిగి సందిగ్ధావస్థలో- ఆర్. టి. సి. నలిగిపోతూ వుంటుంది.

(అయిపోయింది)

శ్రీ పి. ఎస్ రామమోహనరావు

"భారతీయ జనతా పార్టీలో శకుని"

ఆర్యా, విశాఖ మేయర్ శ్రీ యన్. యస్. యన్. రెడ్డి గారిని పార్టీనుండి సస్పెండ్ చేయించడంతో, భారతీయ జనతాపార్టీ భారతీహనంలోని శకుని పాత్రధారి తనవంతుపాత్రను చాల సమర్థవంతంగా పోషించాడనే చెప్పవచ్చును. ఎంతో ఉదాత్తమైన చరిత్ర గలిగి, క్రమశిక్షణకు మేరా సంపత్తి, జాతీయతత్వమునకు పేరుపొందిన భారతీయ జనతాపార్టీ, ఎన్నడూ నివరుముఖంకూడా చూసివుగని, మహా త్యాగశీలి అయిన ప్రకాశం పంతులు గారి గురించిన ప్రాథమిక జ్ఞానమయినా లేని ఒక వాగ్దానకూడుని ప్రావుకోసం పనిగట్టి రెండు పార్లమెంటు సీట్లకోసం దిగజారిపోవడంతో, ఆ పార్టీ యొక్క పటువు ప్రతిష్టలు గంగలో కలిసిపోయాయే అని దాదాపుచున్న ఆపార్టీ అభిమానులకు శ్రీ రెడ్డిగారి సస్పెన్షన్ వార్త పుండుమీద కారం చల్లినట్లయింది. గత ఆగస్టు, సెప్టెంబరు మాసాల్లో మన రాష్ట్రంలో జరిగిన రాజకీయ పరిణామాల్లో ఈ శకుని పాత్రధారి సూత్రధారిగానే వ్యవహరించినట్లు పేపర్లలోని వార్తలనుబట్టి తెలిసిందే. నేడు 'రెడ్డి' గారిని సస్పెండ్ చేయించి భారతీయ జనతా పార్టీలో చీలికలు తెచ్చిన పనగూడా ఈ శకుని పాత్రధారిదే అనటలో సందేహంలేదు. గత ముప్పయి అయిదు సంవత్సరాలుగా కాంగ్రెసుపాలనలో ఎన్నో ఘోరమైన తప్పిదాలు జరిగిపోయాయంటూ గగ్గోలుపెట్టి అధికారంలోనికి వచ్చి, అంతకంటే ఘోరాతిఘోరమయిన అవకతవక పనులు, అజ్ఞానపు చేష్టలు రికార్డుస్థాయిలో అతి తక్కువకాలంలో చేసి పుంతెక్కిన 'తెలుగుదేశం పార్టీ' పరిపాలన అంటించి పదిలిన ఒక రకం అభిమానంయొక్క పరిణామే ఈ శకుని పాత్రధారి అడిగిన నాటకమని తేటతెల్లముగ అందరకు అర్థమవుతూనే ఉంది. ఇట్టి శకుని పాత్రధారికి భారతీయ జనతాపార్టీ ఎంత త్వరగా వదిలించుకుంటే ఆ పార్టీకి అంత ఆరోగ్యకరమూ - దేశానికి అంత శ్రేయస్కరమూను.

కోట శ్రీ రామకృష్ణమూర్తి తండ్రి సూర్యనారాయణమూర్తి, గిజరలగేటురోడ్డు, పవరు పేట - ఎలూరు

శ్రీ రాజీవ్ మళ్ళీ ప్రధాని కాగలరు !

ఆర్యా! శ్రీ రాజీవ్‌గారి దిక్కులలగ్న జాతకముపంచమస్థానమును రవి, గురు, చంద్ర, బుధ, శుక్రులు చూచుచున్నారు. అందుచేత మేధాశక్తి గలవారగును. లాభస్థానములో బాకారం, హైదరాబాదు.

ఆలోచన - ఆచరణ

ఆర్యా. 2-12.84 నుండి 6-12-84 అంధ్రపత్రికలో తెలుగులో మార్కులు రావు ఎందుకని?" డి. వి. విద్యేశ్వరి వ్యాసాలు బాగున్నాయి, ప్రాథమిక విద్యా స్థాయి నుండి తెలుగుభాషలో విద్యార్థులు పిల్లాన తృప్తి, ఏకాగ్రత లేక ఉచ్చారణలో అక్షర దోషములు ఎత్తిచూపి భావ బోధన వలన తాను చెన్నది. చదివింది అర్థముచేసుకొని స్వంత వాక్యములలో దానాన్ని వ్యక్తపరిచే దోషనా వర్ధతులు. జ్ఞానము ఒక్కసారే చదివేస్తే పట్టేదికాదు. వనిబై వన్ బోధిస్తే మంచిదన్న నవీన సూత్రము ఉపాధ్యాయులకు, విద్యార్థులకు మెళకువ కాగలదు.

ఎస్. భాస్కరరావు, ఏలూరు-534006, ప. గో. జిల్లా.

హీరోలు బాబోయ్ హీరోలు

ఆర్యా నిరీహీరో కృష్ణ కాంగ్రెసు (ఐ) లో చేరి, ఆ పార్టీ తరపున ప్రచారానికి బయలుదేరుతున్నట్లు తెలుసుకొని హర్షం వెలుబుచ్చాలో లేక ఆయన వ్యక్త పరచాలో అర్థం కావటంలేదు.

గతంలో శ్రీ ఎన్. టి. ఆర్. రాజకీయ రంగ ప్రవేశం చేసినప్పుడు ఎంతో ఆనందించాము, కారణం ఆయనకు కీర్తి ధనం రెండు పుష్కలంగా వున్నాయి. రాజకీయాల్లో నిస్వార్థంగా వుండి ప్రజాసేవ చేయుగలరని తలచాము కానీ ఆయన ప్రభుత్వం తీరు చూశాక అందనాలు తల్లకిందు లయినాయి. సినిమాల్లో వేసిన పాత్రల ప్రభావం వారి రాజకీయాలలో కొంచెం కూడా పడక పోవడం శోచనీయం.

అలాగే హీరో కృష్ణగారు కూడా కీర్తి, ధనం ఇప్పటికి అర్జించుకున్నారు. తదుపరి రాజకీయ రంగ ప్రవేశం చేశారు మరి ఈయన నడవడిక ఎ విధంగా వుంటుందో వేచి చూడాలి.

రాజకీయ రంగ ప్రవేశం ఆలోచన రాకముందే కృష్ణగారు తమఖాళీ విరాళాల ద్వారా ప్రజలకు సహాయం కాగలిగారు. ఇది ఆయనలోని ప్రత్యేకగుణం. అవసరాల్లోవున్న ప్రజానీకాన్ని అనేకపార్లు శ్రీ కృష్ణ ఆదుకొన్నాడు.

శ్రీ కృష్ణ తీసిన సినిమాలు, వేసిన పాత్రలు చాలావరకు ప్రభుత్వ రాజకీయ నాయకులను విమర్శించు రీతిగా వున్నవే. మరి ప్రస్తుతం ఈయన ఒక పార్టీలో చేరి నేత రాజకీయాల్లో నూతనత్వం తెచ్చి ప్రజలకు దగ్గరగా, విశ్వాసార్థంగా, ఉండగలరని ఆశించడంతప్ప సామాన్య ప్రజా నీకం ఏం చేయగలదు?

నీవు ముందినా, పాలముందినా అది వారి మనస్సాక్షినిబట్టి వ్యక్తిత్వాన్ని బట్టి వుంటుంది.

కొలకలూడి రూపస్. పాడ్కుబోడు, మంగళగిరి.

తెనాలి సంగీతోత్సవాలలో శ్రీ నూకల గాత్రకచేరి

తెనాలి, డిశంబరు 17 : ప్రముఖ విద్వాంసుడు ఎన్నో విదేశాలలో పర్యటించి మన కళల సంపదను పంచిపెట్టి, బిరుదులను, సన్మానాలను అందుకున్న ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల రిటైర్డు మరియు ప్రధాన అధ్యాపకులు శ్రీ నూకల చిన్న సత్యనారాయణ గాత్ర కచేరి తెనాలి పట్టణ సంగీత సభ కళావేదికపై డిసెంబరు 10న ప్రేక్షకులను సైమరపించింది.

"వల్లభనాయకస్య" (బ్యేబ్) అంటు వినాయక స్తుతితో ప్రారంభించాడు.

పారమితి, నళినకాంతి, కమాస్ రాగాలను అతివివరముగా గానం చేశాడు.

"సౌగసు జూడతరమా" (త్యాగయ్య).

"హరిదాసులు వెడలే" (త్యాగయ్య).

"సుజన జీవన" మనోహరం స్థాయిని అందుకున్నాయి

"అన్నటికి ఇది పంచామృతము" (అన్నమయ్య). "నారాయణనమో"ఇంకా ఎన్నో ఎన్నెన్నో కీర్తనలను వినిపించాడు.

శ్రీ పేరి శ్రీరామమూర్తి వయోలినుపై శ్రీ కమలాకరరావు మృదంగంపై గాయకుని మనోధరమును అనుసరించి సహకరించాడు.

— వా సు

యుద్ధకాండ

యామిజాల పద్మనాభ స్వామి

92 వ సర్గ

సాహజస్మృద బాల్యంద యౌవనం చ మహాత్మనః 54
ధర్మకార్యానురూపంచ దుదంతీ సంస్మరిష్యతి

కొడుకు పుట్టుక, చిన్నవయస్సు ముద్దుముద్దుటలు. యౌవనంసొంపు పెంపులు, ధర్మకార్యాలు చెయ్యడం... ఇవన్నీ ఎదుస్తూ తల్చుకుంటుందాతల్లి.

విరాళా బహుశేషుత్రే దత్వా శ్రాద్ధమచేతనా 55
అగ్నిమావేక్ష్యతే నూనం అపోవాపి ప్రవేక్ష్యతి

కొడుకు చావు విని మనుకారం పెంచుకుంటుంది మతిమాలి పడిపోతుంది. చేతికి వచ్చినట్లు పుత్రశ్రాద్ధం నిర్వర్తించి తదువాత అగ్నిలో దూకుతుందో. నీళ్ళలో మునుగుతుందో, ఏదో చేసి ప్రాణం విడిచిపెట్టుతుంది. తప్పదు.

దిగస్తు కుబ్జా మసతీం మందరాం పాప నిశ్చయాం 56
యన్నిమిత్త మిదం దుఃఖం కౌసల్యా ప్రతిపత్స్యతే

ఆ నీచురాలు పాపాత్మురాలు అష్టావక్రపు మడుగుజ్జుముండ మందర ఇక ప్రతికి ఉంటేఏం తన్తేఏం, మా అత్త కౌసల్యకి యీ దుర్భరమైన దుఃఖం చుట్టుకోడానికి కారణం అదేకదా!

ఇత్యేవం మైథిలీం దృష్ట్వా విలపంతీం తపస్వినీం 57
రోహిణీమివ చంద్రేణ వినా గ్రహవశం గతామ్

ఎతన్నిమిత్తమేవ తస్య అమాత్యో బుద్ధిమాన్ శుచిః 58
సుపార్శ్వో నామ మేధావీ రాజానో రాజసేవకం
నివార్యమాణం నిలిపై రిదం వచనమబ్రవీత్

క్రూరప్రహసాతాన బాధపడి చంద్రునెడబాసిన రోహిణిలాగ విదారిస్తూన్నదిసీత అంతలో సుపార్శ్వుడు అనే రాక్షసుడు బుద్ధిమంతుడు ముందుకి వచ్చాడు. రాక్షసుణ్ణి మంత్రులడ్డుతున్నారు తానూ వదిగా వెళ్ళి ఇలా అన్నాడు,

[సశేషం]

దినఫలం

18-12-1984 మంగళవారం శక. సం. 1906 మార్గశిరం - 27

* మేషం : వ్యాపారం పాపీగా సాగిపోతుంది. ఆశించినంత లాభప్రదాయకం కాకున్నా, యిబ్బందులు యత్నం లోపయిత్నంగాడు. ధనరాబడికి అవకాశం గల దినం.
* వృషభం : కళారంగాన అనుకూలత రాజకీయ మిత్రులతో కలయిక గృహానందం, ఉద్యోగరీత్యా అందవలసిన పైకం అంది రావటం గమనించదగిన అంశాలు.
* మిధునం : ఎంతోకాలంగా దాపునకురాని ఒకానొక బంధువు హటాత్తుగా యింటికి రాగలడు. అప్పులవారి బెడద కొంతమయినా కనిపిస్తుంది. యత్నకార్యాన విలంబనం.
* కర్కాటకం : పెదపెద్ద వ్యవహారాలలో విజయం సాధించాలన్నా, రాజకీయంగా మేలు పొందాలన్నా, అదాయం పొందాలన్నా, సంఘంలో పేరు పొందాలన్నా. యిది సమయం గాదు.
* సింహం : అధికవిద్యకు మీద గావించే యత్నాలు ఫలిస్తాయి. మాటకు అధిక గౌరవం చేకూరుతుంది. వాహనయత్నం కొందరకు సఫలం కాగలదు గ్రహించి శ్రమించండి.
* కన్య : శ్రమించి కార్యానుకూలత సందండి. పనిపాటలవారితో, వ్యాపార విషయాలలో లావాదేవీలలో ఎంత శ్రమిస్తే, ఎంత అజమాయిషీ చేస్తే అంతమంచిది. గ్రహించాడుగా!
* తుల : కుటుంబానందం, కళారంగానకూలం, యత్నకార్యసిద్ధి రాజకీయంగా మీ ఆలోచనలు సఫలం కావటం, నూతనవ్యక్తులతో పరిచయం కనిపిస్తుంది.
* వృశ్చికం : శ్రమించండి మీదు ముద్రాపనులైనా, రచనలులైనా, గాయకులైనా రంగస్థల, చలనచిత్రరంగస్థలమందు పరిచయం గలవారైనా, దాగా అనుకూలించేదినం.
* ధనుస్సు : యత్నించి కార్యానుకూలం సాధించుకోలేకపోతే. అప్రయత్న ధనదాయం. ఒకటి రెండు వ్యాపార వ్యవహారాలు సానుకూలం కావటం గమనించగలరు.
* మకరం : బంధువర్గంలో. మిత్రవర్గంలో మీకు గౌరవ ప్రతిష్టలు రానున్నవి. ఇతరుల పోగొట్టుకొన్న వస్తువులు సమకూర్చుకోగలుగుతారు. శ్రమకలిగినా మేలే.
* కుంభం : మిత్రుల ఆదరణ, బదలీ వర్తమానం, ఉత్తరాల మూలాన ముఖ్యకార్యాలు గ్రహించటం ప్రతిభ రాణించుటకు అవకాశాలున్నాయి. గ్రహించండి.
* మీనం : నూతన మిత్రుల సంపర్కం, వస్తునిశ్చయలాభం, వ్యవహారీత్యా మేలు కుటుంబానందం కళాత్మకంగా కొంతమేలు కనిపించుటకృషియం గ్రహించి శ్రమించండి.

— విద్వాన్‌కోట సత్యరంగయ్యశాస్త్రి

'రాజకీయాలలో ప్రవేశించే హక్కు ఎవరికైనావుంది'

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, డిశంబరు 17 : 'రాజకీయాలలోకి ప్రవేశించేహక్కు ఎవరికైనా వుంది. అలాగే సినీనటులకు కూడా వుంది. అందులో విశేషం ఏమీ లేదు' అని కృష్ణాజిల్లా పరిషత్ మాజీ చైర్మన్, కాంగ్రెస్ (ఐ) నాయకుడు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు అన్నారు.

ఇందరు రాయోజకవర్గం కాంగ్రెస్(ఐ) అభ్యర్థి శ్రీ కావూరు సాంబశివరావు విజయం కోసం కృషిచేస్తూ, కోట్ల పల్లూరు గ్రామంలో ఎన్నికల ప్రచారానికి వచ్చిన శ్రీ కోటేశ్వరరావు అక్కడి పత్రికల వారితో మాట్లాడుతూ, సినీ నటుడు శ్రీ కృష్ణ కాంగ్రెసు (ఐ)లో చేరడంపై పైవిధంగా వ్యాఖ్యానించాడు.

రాయోజకవర్గంలో ఎక్కడకు వెళ్ళినా కాంగ్రెసు (ఐ) పట్ల ప్రజల ఆదరణ స్పష్టంగా కనిపిస్తోందనీ, గడచిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో కార్యకర్తలు ఎంత ప్రయత్నించినప్పటికీ సభలకు ప్రజలను రప్పించలేకపోయారనీ, ఇప్పుడు ప్రజలు అమంత తామే ఉత్సాహంతో సభలకు హాజరవుతున్నారనీ, ఈ పరిణామం కాంగ్రెసు వారి ఉత్సాహాన్ని ద్విగుణీకృతం చేస్తోందనీ అయన పేర్కొన్నారు.

ఒకటి రెండు అంశాలు మినహా ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు చేసిందేమీలేదన్నారు.

అందరు స్థానంలో కాంగ్రెసు (ఐ) విజయం తథ్యమని ఆయన చెప్పారు.

గ్రామంలో వీడియో క్యాసెట్‌ద్వారా ఎన్నికల ప్రచారం చేశారు. అభ్యర్థి శ్రీ సాంబశివరావు గ్రామానికి రావడం చాల ఆనందం కావడంతో అందరూ వీడియో చూడటంలో నిమగ్నులయ్యారు. వీడియో క్యాసెట్లు ఎన్నికల ప్రచారంలో పెద్ద మార్పు తెస్తున్నాయి. ఎన్నికల ప్రచారం ఇదివరకే మాదిరిగా గోడలమీద, బ్యానర్లద్వారా జరగడంలేదు. ఎన్నికల ప్రచారానికి వీడియోలు బలమైన సాధనాలుగా అవతరించాయి.

గ్రంథసమీక్ష

సర్దార్ జమలాపురం కేశవరావు

పుటలు : 190. ఉర్దూ రచన : హీరాలాల్ మౌరియా. తెలుగు అనువాదం : తంసుద్దీన్ ;(కౌముది) ప్రచురణ : సర్దార్ జమలాపురం కేశవరావు మెమోరియల్ కమిటీ, మోహన్‌రోడ్డు, ఖమ్మం, వెల : 80 రూ॥లు.

1983 సెప్టెంబరు 3న నాటి వరంగల్ జిల్లా., నేటి ఖమ్మంజిల్లా...మధిర తాలూకా ప్రధానకేంద్రంలో జన్మించిన మహానుభావుడే తర్వాత సర్దార్‌గా పేరుగాంచిన కేశవరావు కాదు.తండ్రి పట్వారీ వెంకట రామారావు. అవటానికి మాల్పదాన తెలుగే అయినా, ఇంటా బయటా ఉర్దూ వాడుకలో ఉండేది. పారశీక భాషలో పాండిత్యం గడించటం గొప్పక్రింద ఎంచే రోజులవి.

తొమ్మిదో సంవత్సరంలో తల్లిని కోల్పోవటం, మెట్రిక్ పరీక్షలో ఉత్తీర్ణుడు కావటంతోనే వివాహం, కాలేజీ విద్యకు చేరినా, తండ్రిగారి కోరికమీద కరోర్గిరి (ఎగువతి దిగువతులు – సంస్థానం నుంచి బయటికిపోయే, లోపలికి వచ్చే వస్తువుల మీద సుంకము వసూలుచేసే శాఖ) లో అమీను ఉద్యోగం. అది నచ్చక ఆరోగ్య శాఖలో ఉద్యోగం, చివరకు అన్నీ వదిలి ముకొని విముక్తి కిద్యమంలో దూకటం జరిగింది.

21 సంవత్సరాల వయస్సులో రాజమండ్రివచ్చి మరి మహాత్ముని దర్శనం, 1933లో తిరిగి విజయవాడలో మహాత్ముని దర్శనం ముఖ్య ఘట్టాలు

1938 అక్టోబరు 2న దీపావళి పండుగ రోజున స్టేట్ కాంగ్రెస్ ఆవిర్భవించినట్లు శ్రీ గోవిందరావునాక్ ప్రకటన. వెంటనే దానిని నైజాం నిషేధించటంతో అక్టోబర్ 24 నుంచే సత్యాగ్రహం, అందులో కేశవరావుగారికి 18 మాసాలశిక్ష విధింపబడింది. ఆయన వయస్సు 30 సంవత్సరాలు.

"హైదరాబాద్ సంస్థానం స్వతంత్ర మయ్యాక మంత్రి పదవులకోసం సాగిన తుమ్ములాటలో ఆయన ఎంతో దూరంగా ఉంటూ తన జోన్నత్యాన్ని సదా కాపాడుకున్నాడు. శ్రీ కేశవరావునుగూర్చి జవహర్‌లాల్ నెహ్రూ ఒక సందర్భంలో మాట్లాడుతూ ఆయనను 'దక్కన్ ప్రజల సర్దార్' అని సంబోధించాడు."

"1952 ఎన్నికలలో సర్దార్‌జీకి అపకారం చేయాలనే ఆయనకు మధిర నియోజక వర్గానికి బదులు పాఖాల సీటును కేటాయించాడు" అందులో ఆయన ఓడిపోయాడు. ఆయన మిత్రులే ఆయనకు మోసం చేశారు.

1953 మార్చి 29న ఆయన మరణించాడు అప్పటికి వృద్ధుడైన ఆయన తండ్రిగారుండి ఈ పుత్రశోకాన్ని భరించవలసి వచ్చింది.

"స్వాతంత్ర్యయోధులకు లభించే భూమి కోసం అన్నపూర్ణమ్మగారు అపీసుల చుట్టూ తిరగవలసి వచ్చింది. ఆమె అనేక ఒడిదుడుకులను సహిస్తూ కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తూ వచ్చారు." (పుట 179)

46 సంవత్సరాల నడివయస్సులో రక్తాన్ని చెమటగా ధారపోసిన మహామనీషికి మనం ఈ విధంగా ఋణం తీర్చుకున్నాం.

ఒక్కమాట.

నామట్టుకు నాకు పుస్తకంలో వెలితి కనపడుతున్నది. వ్యక్తి నివ్వటం లేదు, జీవిత చిత్రణను క్రమక్రమంగా ఎలా ఎదుగుతూ వచ్చారో అలా చూపించలేదు– ముక్కలు ముక్కలు అతికినట్లుగా తోస్తుంది. ఏదో అందటం లేదు అని అనిపిస్తుంది.మరి మోరియా బోటి రచయిత ఈ వర్ణనని ఎందుకు అవలంబించారో! బహుశా అతి త్వరలో దీనిని ప్రచురించాలి అన్న కారణతో ఈ లోపం కనపడుతుందనుకుంటాను. ప్రాంతీయులంతా తెలుసుకోవలసిన మహావ్యక్తి జీవితచరిత్ర ఇలా కావటం బాధాకరం।

కాకుమాను తారానాథ్

పథప్రదర్శక్ నన్నయ [హిందీ]

(రచన : దేవులపల్లి రామానుజరావు– డా॥ యద్దనపూడి వేంకట రమణరావు; ప్రకాశకులు : అంతర్జాతీయ తెలుగుసంస్థ, తెలుగు భవనం. హైదరాబాద్–500001. వెల–తెలియదు)

అమోఘమైన కవితాధార నన్నయది, సుశబ్ద విలసితమైన కవిత ఆయన సొంతం. "నన్నయ భట్టు రుంజరం లెన్న విరంకు తోక్తి గతి నెందును గ్రాలుట సంస్తుతించెదన్" అంటో ఎఱ్ఱన. ఆ మహాకవికి నమస్కారం పెట్టాడు. నన్నయ ధారాశుద్ధి అలాంటిది.

నన్నయభట్టు ఆంధ్రమహాభారత రచనకు పూనుకోవటం తోనే తెలుగు సాహిత్యంలో జవం–జీవం వొచ్చేమారు పుట్టకొచ్చేయి. సుమారు తొమ్మిది నందల ఏళ్ళకు మునుపు తెలుగునాట ఆంధ్ర మహాభారతం అవతరించింది. ప్రథమాంధ్రకవి నన్నయ మీది గౌరవంతో అంతర్జాతీయ తెలుగుసంస్థ శ్రీ దేవులపల్లి రామానుజరావుతో "మార్గదర్శి నన్నయభట్టు" అనే పుస్తకాన్ని రాయించింది. ఆంధ్రేతరులకి కూడ నన్నయుని పరిచయంచేసే ఉద్దేశ్యంతో ఈ పుస్తకాన్ని ఇంగ్లీషు, హిందీ భాషలో మరో ఇతర భారతీయ భాషల్లో కూడ తర్జుమా చేయించాడు.

"పథ ప్రదర్శక్ నన్నయ" శ్రీ దేవులపల్లి రామానుజరావు తెలుగు పుస్తకానికి అనువాదమైనా, ఇదే పుస్తకంలో శ్రీ వేంకట రమణరావు వొక క్రొత్తదనాన్ని చూపారు. "పథప్రదర్శక్ నన్నయ కో ఎక్ శ్రద్ధాంజలి" (మార్గదర్శి నన్నయకు శ్రద్ధాంజలి) అనే తన మౌలిక వ్యాఖ్యాన్ని "నన్నయ మహాభారత్ కే చునే హుయే కుఛ్ ఛంద్" అనే శీర్షికన అజిముత్యాల్లాంటి నన్నయ పద్యాలనీ (బాబార్థాలతో సహా) అనువాదకర్త ఈ పుస్తకంలో చేర్చాడు.

నన్నయ కాలంనాటి పరిస్థితులనీ, తెలుగు ప్రాంతంలో వాఙ్మయ రాజుల వైభవాన్నీ, ఆంధ్ర మహాభారత రచనకు ప్రేరణ కలిగించిన రాజరాజ నరేంద్రుడినీ, తెలుగుభాషా వికాసాన్నీ, మహాభారత వైశిష్ట్యాన్నీ, నన్నయ శైలినీ, నన్నయ–ఎఱ్ఱనల పోకడలని దేవులపల్లి రామానుజరావుగారు తమ పుస్తకంలో వివరించారు. పుస్తకంలో శ్రీ రామానుజరావు రచన వొక ఎత్తయితే శ్రీ వేంకటరమణరావు వ్యాసము మరో ఎత్తు. ఆంధ్రేతరులకు పరిచయం చేసే ఉద్దేశ్యంతో ప్రచురించిన ఈ పుస్తకంలో రామానుజరావుగారి రచన పాఠకుడికి బాగా విసుగుని కలిగించి అయోమయంలో పడవేస్తుందనినిర్మొహమాటంగా చెప్పవొచ్చు. వ్యాసాలన్నీ చదివినతర్వాత "నన్నయ ఎవడు?" అనేప్రశ్న పాఠకుడిలో తిరిగి కలుగక మానదు. వేంకటరమణ రావుగారు తమ వ్యాసంలో నన్నయ జీవిత సాహిత్యాలని స్పష్టంగా,చక్కగా చెప్పారు.

మనోహరములయిన గంభీర భావాల్తో కూడి పాఠకుడికి చెవులూరించే సుభాషితాలు వుంటాయి నన్నయ కవిత్వంలో తన కవితా లక్షణాలనుగూర్చి స్వయంగా నన్నయ ఈ విధంగా చెప్పుకున్నాడు—

"సారమతిం గవీంద్రులు ప్రసన్న కథా
కలితార్థయుక్తిలో
నారసి మేరినా, నితరులజిహ్వ రసజ్ఞత
నాదరింపనా
నాదుదిరార్థ సూక్తినిది నన్నయభట్టు
తెనుంగునన్ మహా
భారత సంహిత రచన బండుడుడయ్యె
జగద్ధితంబునన్"

నన్నయ ప్రసన్న కథాకలితార్థయుక్తిని విశ్వనాథ సత్యనారాయణగారు, అక్షర రమ్యతని, నానాదురితార్థ సూక్తినిధిత్వాన్నీ దివాకర్ల వెంకటావధానిగారు తెలుగువారికి ఇంతకుముందే వివరించారు. వీటిని వివరించే సమయాన రామానుజరావుగారు న్యాయాన్ని చేకూర్చలేకపోయారన్న విషయం అట్టే తెలిసిపోతుంది.

కొందరు మూల గ్రంథములోని విషయాన్నీ, భావాన్నీ, ప్రతిభద్దాన్నీ అనువదిస్తారు. దీనిలో రచయిత యొక్క అనువాద ధోరణి, కర్తవ్యం తప్ప స్వతంత్రత ఏ మాత్రం కనిపించదు. ఈ పుస్తకంలో ఇదే స్పష్టంగా గోచరిస్తుంది. ప్రతిపుటలో అచ్చురప్పులు చాలా దొరిలాయి. నన్నయ రాసిన అజిముత్యాల్లాంటి పద్యాలకుచేసిన వ్యాఖ్య చాలా బాగుంది.

నన్నయగూర్చి ఇతర భాషలవారికి తెలియచేద్దామనే సదుద్దేశంతో ఈ పుస్తకాన్ని ప్రచురించిన అంతర్జాతీయ తెలుగు సంస్థవారి కృషి అభినందనీయం.

రామానుజరావు గారు నన్నయ గూర్చి చాలా లోతుకెళ్ళారు. అది సామాన్య పాఠకుడికి విసుగునీ అయోమయాన్ని కలిగించక మానదు. మలిముద్రణలో ఈ విషయాలన్నీ గుర్తుంచుకొని సంస్థవారుపుస్తకాన్ని ప్రచురిస్తే పాఠకులనుండి ఆదరణబాగా లభిస్తుంది. మొత్తానికిది విలువయిన వో మంచి పుస్తకం.

—విద్యారణ్య

గుణ సంపదలు

రచయిత : శ్రీ చివుకుల – వేంకట సుబ్బావధానులు, క్రౌన్ సైజు 8+68 పుటలు, వెల 5 రూ.లు పుస్తకములభించు చోటు. శ్రీ దివాకర్లసాంబమూర్తి, టీచర్, ఉంగుటూరు–534411, పశ్చిమ గోదావరి జిల్లా.

గుణాలు సత్యం, రజస్సు, తమస్సు అని మూడు విధాలూ సంపదలు దైవ సంపద, అసుర సంపద అని రెండువిధాలు. ఈ గుణ, సంపదలను గురించి తెలియజేసే చిన్న పుస్తకం ఈ "గుణ సంపదలు."

గుణత్రయ విధానాన్ని గురించి, దైవాసురి సంపదలను గురించి భగవద్గీతలో ఇతర వివరాలలోపాటు వివరంగా ఉన్నది, భగవద్గీతకు ఎన్నో వ్యాఖ్యలు, అనువాదాలు, వివరం పరిశీలన గ్రంథాలు, సంగ్రహాలు, సారగ్రంథాలు సహస్రాధికంగా ఉన్నవి. అయా రచయితల ప్రతిభావిశేషాలను బట్టి, భగవద్గీతలోని గూఢంగా ఉన్న విషయాలు వివరింపబడుతూ ఉంటాయి, వాటిలో చాలావరకూ సామాన్యులకు అందుబాటులో ఉండవు. సామాన్యుల ఉపయోగార్థం బహుగ్రంథకర్తయైన వేంకట సుబ్బావధానులు గారు దీనిని సమకూర్చారు. ఇందులో రెండు భాగాలున్నవి. మొదటిభాగంలో గుణత్రయ వివరణ, రెండవభాగంలో దైవాసుర సంపద్విభాగ వివరణ ఉన్నవి. రచయిత ఆయా అధ్యాయాలను మొత్తంగా గ్రహించక, చేర్చేరుబోట్లనుండి శ్లోకములను తీసికొని, దీనిని సారరూపంగా కూర్చారు. శ్లోకాలకు ప్రతిపదార్థం, తాత్పర్యాలు ఈయబడినవి. అవసరమని తోచిన చోట్ల తాత్పర్యం విపులంగానూ, ఇతర స్థలాల్లో సంగ్రహంగానూ, ఉన్నది. "పురుషార్థ సాధకమైన మానవునకు బహిత ఆచరణమున ఉపయోగపడు విషయములను" సంగ్రహంగా చెప్పుటయే గ్రంథకర్త అభిప్రాయమని తెలుస్తున్నది. ఇందులో వీరు కృతార్థులయినారని చెప్పవచ్చును.

— 'ఆంగీరస'

రాజీవ్ గాంధీకి గుత్తి హరిజనుల మద్దతు

గుత్తి, డిసెంబరు 17 : గుత్తి 7వ వార్డుకు చెందిన రామాలయ దేవస్థాన ఆవరణలో స్థానిక హరిజన సేవాసంఘ సమావేశం హైదరు డి. బుచ్చయప్ప (ఐ) కాంగ్రెస్ నాయకుడు అధ్యక్షతన ఇటీవల జరిగింది. గుత్తి స్థానిక హరిజన సేవాసంఘ అధ్యక్షులు శ్రీ యం. అంజినప్ప, సంఘ కార్యదర్శి శ్రీ ఎస్. వీరన్న, జాయింటు కార్యదర్శి శ్రీ గవ్వల పాపన్న డైరెక్టర్లు శ్రీ ఎన్. చినకంబయ్య, శ్రీ ఎన్. వీరుగట్టు రామన్న, పంబాయతీ సభ్యుడు శ్రీ ఎన్. సి. వీరన్న ముఖ్య అతిథులుగా తాలూకా హరిజన (ఐ) కాంగ్రెస్ సంఘ కార్యదర్శి శ్రీ ఎన్. పి. లక్ష్మన్న, హరిజన, గిరిజన సంఘ అధ్యక్షులు శ్రీ జె. సి. శ్రీరాములు, శ్రీ టి. బజారప్ప, శ్రీ అప్పిచెర్ల నారాయణ, శ్రీ ఎ. లక్ష్మన్న పాల్గొన్నారు.

సమావేశమునందు హరిజన సేవాసంఘ కార్యదర్శి ప్రసంగిస్తూ లోక్‌సభ ఎన్నికల సందర్భమున భారతప్రధానమంత్రి శ్రీరాజీవ్ గాంధీ నాయకత్వానికి సంపూర్ణ మద్దతును సంఘము ప్రకటించినట్లు పేర్కొన్నారు.

వరంగల్లులో అభ్యర్థుల విజ్ఞప్తులు

వరంగల్లు, డిశంబరు 17: కాంగ్రెస్ (ఐ)వారికి ఇందిరాగాంధీ చనిపోయిందన్న బాధ ఏ కోశాన్నాలేదని ఎన్నికలయిన తరువాత ఎదవులు లభిస్తాయా లేదా అన్నఆలోచనలో వారు ఉన్నారని వరంగల్లు జిల్లా బి.జె.పి.ప్రధానకార్యదర్శి శ్రీ వి. శ్రీరాములు విమర్శించారు. ఇటీవల వర్ధన్నపేటలో జరిగిన మిత్ర పక్షపార్టీల కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగించారు. జిల్లా టి.డి.పి. కన్వీనర్ ఇ. దయాకర్ అధ్యక్షత జరిగిన సమావేశంలో మాజీ ఎం.ఎల్.ఏలు బి. నాగభూషణరావు, యరిరాజారావు, డా. టి. రాజేశ్వరరావు, జి.పి. వైస్ చైర్మన్ శ్రీమతి ఎన్. విమలాదేవి,బి.జె.పి. రాష్ట్ర కార్యదర్శి శ్రీ ఎం. సత్యనారాయణ రెడ్డి,వర్ధన్నపేట తె.దే.పా.కన్వీనర్,శ్రీమతి శ్రీలింకుమారి సి.పి.ఐ సెక్రటరీ మహ్మద్. మహబూబ్ తాలూకా తె.దే.పా అధ్యక్షులు శ్రీ టి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వరంగల్లు జిల్లాకు నాయకత్వంవహించే వారు ఆ జిల్లాఅభివృద్ధిని పట్టించుకోవడం లేదని ఈసారి తమకు ఓటువేసి చూడమని తె.దే. అభ్యర్థి డా. శ్రీమతి కల్పనాదేవి ఓటర్లను అభ్యర్థించారు. మాజీ ఎం.ఎల్.ఏ శ్రీ ఎన్. యతిరాజారావు అధ్యక్షత వహించారు.

ప్రతిపక్ష నాయకులు ఇందిరా కాంగ్రెసును సంకుచిత భావంతో విమర్శిస్తున్నారని ప్రజల్లో అశాంతి, అసంతృప్తి రేపుతున్నారని వరంగల్లు నియోజకవర్గంలో ఇందిరా కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కమాలుద్దీన్ అహమద్ అన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలు

జనగామ గ్రంథాలయం ఆవరణలో ఈనెల 14 నుండి 20 వరకు గ్రంథాలయ వారోత్సవాలను గ్రంథాలయాధికారి శ్రీ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ వారోత్సవాల సందర్భంగా పుస్తక ప్రదర్శనను నిర్వహించారు. పుస్తకాల భద్రత అన్న అంశం పై గోష్ఠి నిర్వహించారు.

మహిళల కోసం నిర్వహించిన వ్యాస రచన పోటీలో దేశాభివృద్ధికి శ్రీమతి ఇందిర కృషి అన్న అంశంపై కుమారి కె. సుస్మిత, కుమారి డి. మాధవిలత ప్రథమ ద్వితీయ బహుమతులు గెలుపొందారు.

యువకుల కోసం దేశాభివృద్ధి సమ్మెలు అన్న శీర్షికపై జరిగిన ఉపన్యాస పోటీలో ఎ. హరీన్, ఇష్ట కారులు ప్రథమ ద్వితీయ బహుమతులు గెలుపొందారు.

ఇతర పోటీలలో యస్. తిరుమలరావు, సతీష్‌కుమార్ ప్రథమ బహుమతులను వి. హరీన్, యం. డి. యూసుఫ్ ద్వితీయ బహుమతులను, కుమారి మంజుల తృతీయ మహుమతి నిగెలుపొందారు.

ముగింపు కార్యక్రమానికి జనగామ పురపాలక సంఘం కమీషనర్ శ్రీ ఎ. ఎస్. వ్యాస్రామే ముఖ్య అతిథిగా విచ్చేసారు. వరంగల్ మహిళా కళాశాల ఉపన్యాసకులు శ్రీ కె. మల్లయ్య అధ్యక్షత వహించారు. అరవిందుని గురించి శ్రీ యస్. రామచంద్రారెడ్డి వివరించారు.

గ్రంథాలయాధికారి శ్రీ ఎ. దుర్గాప్రసాద్‌రావు వందన సమర్పణ చేసారు. [ర]

బి.జె.పి కి గుడ్‌బై కాంగ్రేయే శరణ్యం : కె అంజిరెడ్డి

నల్గొండ, డిసెంబరు 17 : నల్గొండ జిల్లా బి. జె. పి. మాజీ కార్యదర్శి శ్రీ కె. అంజిరెడ్డి పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి తిరిగి కాంగ్రెస్(ఐ)లో చేరుతున్నట్లు తెలిపారు.

ప్రతిపక్షాలలో ఉన్న అనైక్యత, తమ రాజీనామాకు కారణమని, ప్రస్తుత క్లిష్ట సమయంలో దేశాన్ని కాపాడుకోవటంలో కాంగ్రెస్ (ఐ) పార్టీయే శరణ్యమని ఆయన ఒక ప్రకటనలో అన్నారు.

ప్రాంతీయ పార్టీలు సమైక్యతను కాపాడగలవని జాతి భద్రతను ముప్పు వాటిల్లగలదని, ఆయన ఆరోపించారు లౌకిక విధానాలు, సుస్థిర పాలనను అరించే ప్రజలు కాంగ్రెస్(ఐ)కి ఎన్నికలలో గెలిపించాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

అవినీతిని రూపుమాపింది తె. దే. ప్రభుత్వమే

గత 35 సంవత్సరాలుగా కాంగ్రెస్ పాలనలో అవినీతి పెచ్చు పెరిగి పోయిందని, అయితే తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అవినీతిని అరికట్టిందని. అనంతపురం లోక్‌సభ నియోజక వర్గంనుండి పోటీ చేస్తున్న తెలుగుదేశం పార్టీ అభ్యర్థి శ్రీ డి. నారాయణస్వామి పేర్కొన్నారు.

గుంతకల్లులో క్రొన్ టాకీసునందు పట్టణ తెలుగుదేశం నాయకులు, వివిధరాజకీయ పార్టీలువారు ఏర్పాటుచేసిన సభలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి శ్రీ డి. నారాయణస్వామి మాట్లాడారు.

గుత్తి శాసనసభ్యుడు శ్రీ పత్తిరాజగోపాల్ శ్రీయుతులు ఎస్. విరూపాక్షిరెడ్డి అనంతపురం జిల్లా భారతీయ జనతాపార్టీ కన్వీనర్, వేణుగోపాల్‌గుప్తా గుంతకల్లు బి. జె. పి. నాయకులు. సాయినాథ్‌గౌడ్ స్థానిక తెలుగుదేశంపార్టీ నాయకులు, జి. రామప్ప తెలుగుదేశంపార్టీ కేంద్రకమిటీ సభ్యులు పత్తి కుమారస్వామి గుంతకల్లు అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ చైర్మన్, బి. మోహన్ గుంతకల్లు పట్టణ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు, ఇ. చంద్రశేఖర్‌రావు గుత్తి తాలూకా తెలుగు యువత కార్యదర్శి, శ్రీ రమేష్ గుత్తితాలూకా టి. డి. పి. అధ్యక్షులు. డాక్టర్ షేక్షావలి కీలకమైన బి. రామన్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తెలుగుదేశంపార్టీ అఖండ విజయానికి కృషి చేస్తామన్నారు.

మెదడువాపు వ్యాధికి ఉచితంగా మందు

మెదడువాపు వ్యాధి అనంతపురం జిల్లాలో కొన్ని తాలూకాలలో ఉన్నదని నిరోధక మందును పిల్లలకు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని డాక్టర్ జానకిరామ్, డి భక్త వత్సలరెడ్డి తెలిపారు. ఇప్పటికే మెదడువాపు వ్యాధి నిరోధక మందు దాదాపు 5 వందల మందికి ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. ఈ మందును గుంతకల్లులో డి బసిరెడ్డి సన్స్ టైల్ నుర్సింట్స్ హాస్పటల్ లో ఉచితంగా యిస్తారు.

విద్యార్థులు ధర్నా

పీజులందు జి. ఓ సుప్రభుత్వం వెంటనే అన్ని విద్యా సంస్థలకు సంపాలని కోరుతూ ఇక్కడ ఎ.ఐ.ఎస్.టి ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాల విద్యార్థులు దాదాపు 50 మంది మున్సిపల్ ఆఫీసు ఎదుట ధర్నా జరిపారు.

హాస్టల్‌లో సీట్లు పెంచాలని కళాశాల దూరంగా ఉండటంవల్ల కళాశాలకు వెళ్ళలేంటే విద్యార్థిని, విద్యార్థులకుఆర్.టి.సి. బస్సులు సిటీబస్సులా నడపాలని ఈమేధావి వసూలుచేసిన ఫీజులను విద్యార్థులకు తిరిగి ఇవ్వాలని కోరుతూ గత 5 రోజులనుండి ఇక్కడ రోజుకి 5 మంది దొవ్వన రిలే నిరాహారదీక్ష చేస్తున్నారు.

మున్సిపల్ కమీషనర్‌కు తమ కోర్కెలు తెలుపుతూ ఒక మెమోరాండం సమర్పించారు.

జనగామలో యూత్ కాంగ్రెస్ కార్యాలయం

జనగామ, డిసెంబరు 17 : జనగామ తాలూకా యువజన కాంగ్రెస్ కార్యాలయాన్ని కేంద్ర దేశీయాంగ శాఖామాత్యులు శ్రీ పి.వి. నరసింహారావు ప్రారంభించారు.

తాలూకా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ చంచారపు శ్రీనివాసరెడ్డి స్వాగతం పలికారు.

రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జి. చెన్నారెడ్డి, వరంగల్ యువజన కాంగ్రెస్ (ఐ) కార్యదర్శి శ్రీ పి. రమేష్ కుమార్ ప్రభృతులు ప్రసంగించారు. పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎం.డి. అన్వర్ వందన సమర్పణ చేశారు.

కాంగ్రెసుకు అనంతపురం గ్రామోద్యోగుల మద్దతు

అనంతపురం, డిసెంబరు 17 : అనంతపురం, శింగనమల తాలూకా గ్రామోద్యోగులు ఈనెల 5వ తేదీన తాలూకా గ్రామోద్యోగుల భవనంలో సమావేశమై లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్(ఐ)కి బలపరచాలని తీర్మానించారు. సభకు రెండు తాలూకాల 150 మంది గ్రామోద్యోగులు హాజరయ్యారు.

జిల్లా గ్రామోద్యోగుల సంఘం సంయుక్త కార్యదర్శి శ్రీ కె.శివశంకర్‌రావు అధ్యక్షత వహించారు. జిల్లా సంఘం కార్యదర్శి శ్రీ డి. రంగనాథం, జిల్లా సంఘం ఉపాధ్యక్షులు శ్రీ డి. ఓబిరెడ్డి ప్రత్యేకాహ్వానితులుగా పాల్గొన్నారు.

మాజీగ్రామోద్యోగులంతా కాంగ్రెసును బలపరచాలని అనంతపురం తాలూకా సంఘ కార్యదర్శి శ్రీ ఎం. సూర్యప్రకాశరావు ప్రసంగించారు సంయుక్త కార్యదర్శి శ్రీ ఎల్. వనిభూషణరావు వందన సమర్పణ చేశారు. (వి)

తిరుపతిలో తెలుగుదేశం ఎదురీత

తిరుపతి, డిసెంబరు 17 : రాష్ట్రంలో ముఖ్యమంత్రి పోటీ జరుగుతున్న నియోజక వర్గంలో తిరుపతి ఒకటి ఈ నియోజక వర్గానికి కాంగ్రెస్ తరపున శ్రీ పసల వెంకటయ్య తె. దే. పా తరపున డా॥ చింతా మోహన్ పోటీ చేస్తున్నారు.

ఈ పార్లమెంటు నియోజక వర్గంలో నెల్లూరు జిల్లాలో వెంకటగిరి, సూళ్ళూరుపేట, చిత్తూరు జిల్లాలోని శ్రీకాళహస్తి సత్యవేడు నగరి పుత్తూరు, తిరుపతి అసెంబ్లీ నియోజక వర్గాలున్నాయి, మొత్తం ఓటర్ల సంఖ్య 8,14 429 ఇందులో 4, 09, 882 పురుషులు. 4. 04. 547 స్త్రీలు.

1983 జనవరి శాసనసభ ఎన్నికల్లో ఈ నియోజక వర్గంలోని అన్ని అసెంబ్లీ నియోజక వర్గాలనుండి తె. దే. పా. విజయం సాధించింది.నగరినుండి ఎన్నికైన శ్రీ ఇ. వి. గోపాలరాజు కాస్కంరావు పార్టీలో చేరి మంత్రి అయ్యారు. మిగిలిన అరుగురు తె. దే. పా. అభ్యర్థి విజయానికి తమ తమ నియోజక వర్గాల్లో కృషి చేస్తున్నారు. 1980 జనవరి లోక్‌సభ ఎన్నికల్లో ప్రస్తుత కాంగ్రెసు అభ్యర్థి శ్రీ పసల వెంకటయ్య ఇజ్జ అరవై వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

1952 నుండి 1980 వరకు జరిగిన లోక్‌సభ ఎన్నికలన్నింటిలో కాంగ్రెసు అభ్యర్థులే ఈ నియోజకవర్గం నుండి ఎన్నికయ్యారు.

కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ వెంకటయ్య విద్యావేదికుడు: వయస్సు 43 పూర్వాశ్రమంలో ప్రభుత్వోద్యోగి, ప్రకాశంజిల్లా పొర సంబంధ బాధితకారిగా వుండున్నప్పుడు, మాజీ మంత్రి జనార్దన రెడ్డి అండతో తిరుపతి లోక్‌సభ స్థానానికి పోటీ చేసి గెలుపొందాడు.

శ్రీ వెంకటయ్య లోక్‌సభకుఎన్నికయిన తరువాత నియోజకవర్గం వైపు చూడలేదన్న విమర్శ ప్రబలంగా వినవస్తున్నది. శ్రీమతి గాంధి, రాజీవ్ లాంటి అగ్రనాయకులు వచ్చినపుడు, ఎదో మొక్కుబడి కన్నట్లు ఒకటి రెండు సార్లు కొన్ని కొన్ని సార్లు నియోజకవర్గానికి విచ్చేసి కొన్ని కార్యక్రమాల్లో పాల్గొనడం తప్ప, నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి ప్రజల కష్టనష్టాలను వినిపించుకోలేదు.

కాని మారిన రాజకీయ పరిస్థితుల దృష్ట్యా ఈ విమర్శలు ఎంతవరకు పని చేస్తాయో వేచి చూడవలసిందే.

తె. దే. పా. తరపున పోటీచేస్తున్న డా॥ చింతా మోహన్ నెల్లూరు జిల్లాకు చెందినవారు. బాల్యదశనుండి తిరుపతిలో విద్యాభ్యాసము సాగింది శ్రీ వేంకటేశ్వర వైద్య కళాశాలలో పట్టభద్రులయ్యారు. వీరికి రాజకీయాలు క్రొత్తకాదు. విద్యార్థి దశనుండి కాంగ్రెస్ నాయకులు పలువురితో సన్నిహిత సంబంధమున్న వ్యక్తి. యువజన కాంగ్రెసులో పలుబాధ్యతలు వహించిన శ్రీ మోహన్‌కు యువజన కాంగ్రెసు నాయకుడు స్వర్గీయ సంజయ్ గాంధీతో బాగా పరిచయముండెడిది. శ్రీ మోహన్ గారికి తె. దె. పా. వారితన్న కాంగ్రెసు పార్టీవారితో చాలా కాలంగా సన్నిహిత సంబంధ మున్నది. ఈయన 1983 ఉత్తరార్థములో తె. దే. పా. దగ్గరైన రాజకీయ చాతుర్యంతో చంద్రబాబు నాయుడు లాంటి తె. దే. పా. ప్రముఖ వ్యక్తులను మెప్పించి తె. దే. పా. అభ్యర్థిగా (లోక్‌సభ) టికెట్ పొందగలిగారు.

ప్రచార విషయంలో కాంగ్రెస్ పార్టీ అంగబలం, అర్థబలం కొట్టవచ్చినట్టు కన్పిస్తున్నది. నియోజక వర్గంలో అన్ని చోట్ల ఇందిరాగాంధీ రాజీవ్‌గాంధీల పోస్టర్లు పెద్ద సంఖ్యలో దర్శనమిస్తున్నాయి. ఇందిరాగాంధి జీవిత చరిత్రకు సంబంధించిన పలు పుస్తకాలను వర్ణించే కాసెట్లు జనరంజకంగా వాడనాడల్లో వినిపిస్తున్నాయి.

నియోజక వర్గంలోనికాంగ్రెసునాయకులు మాజీ మంత్రులు, మాజీ శాసనసభ్యులు, తమతమ విభేదాలను మరచి కనీసకట్టుగా కాంగ్రెసు విజయానికి కృషి చేస్తున్నట్లు కానవస్తున్నది.

నెల్లూరుజిల్లాలో వి వెంకటగిరి, సూళ్ళూరుపేట అసెంబ్లీ నియోజకవర్గాల్లో మాజీ మంత్రి ఎన్. జనార్దనరెడ్డి కాంగ్రెసు విజయానికి కృషి చేస్తున్నారు శ్రీ జనార్దనరెడ్డి తిరుపతి పార్లమెంటు నియోజక వర్గంలో కాంగ్రెస్ ప్రచార రథసారథి వీరికి ఈ రెండుచోట్ల వున్న పలువురువిడి కాంగ్రెసుకు మెజారిటీ ఓట్లు తెచ్చుటకుపయోగపడతాయని భావిస్తున్నారు.

శ్రీ కాళహస్తి తాలూకాలో ప్రముఖ కాంగ్రెసు నాయకులు పలువురు కాంగ్రెసు విజయానికి పాటు పడుతున్నారు ఒ. సి. పి మాజీ అధ్యక్షులు శ్రీ మాదవరావు, తిరుపతి సహకార బ్యాంకుప్యాక్టరీ అధ్యక్షులు శ్రీ పుట్టారెడ్డి, శ్రీ ఏలందూరు సుబ్బారెడ్డి శ్రీ కన్నెలి చిన్నరామిరెడ్డి జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కాటిపర్తి చెంచురెడ్డి తమ తమ విభేదాలను మరచి కాంగ్రెసు విజయాన్ని వ్యక్తిగత ప్రతిష్ఠగా భావించి శ్రమిస్తున్నారు. ఇక్కడి తె. దే. పా. తరపున శ్రీ అద్దూరు దశరథరామిరెడ్డి మాజీ శాసనసభ్యులు శ్రీ సుబ్రహ్మణ్యం నాయుడు ప్రచారం చేస్తున్నారు. ఆయనను తె. దే పా. కొందరి నాయకుల మధ్యనున్న విభేదాలవల్ల ప్రచారం అంతలోడుగా సాగడంలేదు. ఈనెల 6న తేదీన రామారావు కాళహస్తి ప్రాంతాలలో పర్యటించినపుడు వారి సభలకు ప్రజలు తక్కువ సంఖ్యలో హాజరవటం ఈ ప్రాంత ప్రజలలో తె. దే. పా. పట్ల ప్రజల మొగ్గు తగ్గినట్లు సూచిస్తున్నదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు

సత్యవేడు తాలూకాలో కాంగ్రెసు తరపున మాజీ మంత్రి శ్రీ నిదానం ప్రభాకర్ గానిస్తున్నారు. సర్వేపేట నియోజక అధ్యక్షులు శ్రీ శ్రీనివాసుల రెడ్డి కూడా పరోక్షంగా కాంగ్రెసు అభ్యర్థి విజయానికి కృషిచేస్తున్నారు. ఇక్కడి తె. దే. పా. శాసనసభ్యులు శ్రీ మనోహర్ ఎన్. టి. ఆర్. ప్రభంజనంలో శాసనసభ్యుడు కాగలిగారు. ప్రజలలో అంతగా పలుకుబడి సంపాయించుకోలేకపోయారు. అది గాక 2 ఏళ్ళ తె. దే. పా. పాలనలో తమ నియోజకవర్గంలో చెప్పుకోదగ్గ అభివృద్ధి పనులుగాని పథకాలు గాని అమలుకాలేదని పలువురు ఓపరిస్తున్నారు, శ్రీ ధాసు రెండుసార్లు లోక్‌సభ సభ్యులుగా

కేంద్రంపై అబాండాలతో పబ్బం గడుపుతున్న ఎన్టీఆర్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిశంబరు 17

ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం తగినంత నిధులు ఇవ్వకుండా వివక్షత పాటిస్తోందని ముఖ్యమంత్రి శ్రీ రామారావు చేస్తున్న ఆరోపణలను ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి తీవ్రంగా ఖండించారు.

ఇదివరకెన్నడూ లేనంత ఎక్కువగా ఈ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం వివిధ రంగాలకు చేసిన నిధుల మంజూరును శ్రీ రాజశేఖరరెడ్డి సోమవారం పత్రికా ప్రతినిధుల సమావేశంలో వివరించారు.

వాస్తవానికి గత రెండేళ్లుగా రాష్ట్రంలో ఎక్కువంత అభివృద్ధి కార్యక్రమాలుగానీ పేద ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు గానీ జరగవలసినంతగా అమలు జరగలేదని రాష్ట్రంలో అస్తవ్యస్థ పాలనవల్ల దూ 300 కోట్ల ఓవర్‌డ్రాఫ్ కూడా ఉన్నదని శ్రీ రెడ్డి పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. ఆర్, తప్పనిపుచ్చుకొనేందుకు కేంద్రంపై నీటికి మాటికి ఆరోపణలు చేస్తూ ప్రజల బాధలను తన రాజకీయ ప్రయోజనాలకు వాడుకునేందుకు ప్రయత్నిస్తున్నదని ఆయన విమర్శించారు. ఇది గడచింది వచ్చే ఎన్నికల్లో దేశ ప్రజలకు కేంద్రంలో సుస్థిర ప్రభుత్వాన్ని ఇవ్వకూడదని ఎవరో ప్రజలు అలోచించి మరీ ఓటు చేయాలని ఆయన కోరారు.

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో పారిశ్రామిక స్థావరానికి 1982 నుండి 1982 మార్చి నెలఖరు వరకు రూ 1208.17 కోట్లు ఖర్చు పెట్టగా, ఒక్క 1982-83 సంవత్సరంలోనే రూ 810 14 కోట్లు ఖర్చు చేసిందని ఆయన చెప్పారు. అంతేగాక గడచిన రెండేళ్ళలో ప్రజాపంపిణీలో కడప, వరదల వంటి ప్రకృతి వైపరీత్యాల సహాయ కార్యక్రమాలకు అయిదారు వందల కోట్ల రూపాయలను కేంద్రం రాష్ట్రానికి ఇచ్చిందన్నారు.

గ్రామీణ విద్యుద్దీకరణ సంస్థ ప్రారంభించినప్పటి నుండి (1970) రాష్ట్రంలో రూ. 333 కోట్ల ఖర్చు చేసారం. 10,527 గ్రామాలు విద్యుద్దీకరించడం జరగ్గా, 1982 ఎప్రిల్ నుండి ఇంతవరకు రూ. 186 కోట్లు వ్యయం చేయడం. 5071 గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించడం జరిగిందని అయన వివరించారు.

ఈ రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నా మన రాష్ట్రానికి కేంద్రం నుండి న్యాయంగా రావలసిన వాటా వస్తూనే ఉన్నదనీ, అయినప్పటికీ రాష్ట్రంలో 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం సక్రమంగా అమలు జరగలేదని అయన విమర్శించారు.

కేంద్రాన్ని అదేపనిగా విమర్శిస్తున్న శ్రీ రామారావు నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రధానమైన అనేక శాఖలకు బడ్జెట్‌లో కోత విధించిందని శ్రీ రెడ్డి విమర్శించారు. అంతేగాక బలహీన వర్గాల గూర్చి మునలి కన్నీరు కార్చే తెలుగుదేశం ప్రభుత్వం వారికి గృహ నిర్మాణ కార్యక్రమంలో కేవలం ఒరిస్సా, తమిళనాడు రాష్ట్రాలకంటే అతి తక్కువగా అంటే లక్ష్యంలో 32.2 శాతం మాత్రమే సాధించిందన్నారు.

గత రెండేళ్ళలో రాష్ట్రంలో 60 వేల వృద్ధాప్య పింఛన్లకు ఇచ్చే విద్యుత్ సౌకర్యం కల్పించాలని లక్ష్యం నిర్ణయించి, కేవలం 18, 111 పంపుసెట్లకే కరెంటు ఇవ్వడం జరిగిందన్నారు. పర మాన సంవత్సరంలో 60 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రారంభించాలని లక్ష్యం నిర్ణయించి, ఇంతవరకూ ఒక్క కేంద్రం కూడా తెరిచిన పాపాన పోలేదన్నారు. ఈ ఏడాది 500 సబ్ సెంటర్లు తెరవాలని నిర్ణయించి ఇప్పటికి రెండు కేంద్రాలే తెరిచారని అయన చెప్పారు.

ఇక 1983-84 సంవత్సరం రాష్ట్ర బడ్జెట్‌లో వరసంవత్సరాలకు రు. 326 లక్షలు కేటాయించి రు. 48 లక్షలు, మత్స్య శాఖకు రు. 615 లక్షలు కేటాయించి రు. 180 లక్షలు, సహకార శాఖకు రు. 380 లక్షలు కేటాయించి రు. 116 లక్షలు, భారీ నీటి పారుదలకు రు 20,700 లక్షలు కేటాయించి రు. 108 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం కోత విధించిందని అయన వివరించారు.

వచ్చే ఎన్నికల్లో ఓటు ఎవరికి వెయ్యాలనేది ఓటరు ముందు ఉన్న ప్రశ్న. అందువల్ల ఓటు వేసే ముందు దేశాన్ని ఎవరు పాలించగలరు. శ్రీ చరణ్ సింగ్, శ్రీ జాన్ పీయు, శ్రీ చంద్రశేఖర్, శ్రీ చెన్నారెడ్డి శ్రీ ఎన్ టి.ఆర్. రాష్ట్రంలో ఉంది తన పార్టీ అభ్యర్థులకు ప్రచారం చేస్తూ, కేంద్రంలో మిశ్రమ ప్రభుత్వం కోసం అలోచిస్తున్నారు. ఆ మిశ్రమ ప్రభుత్వం ఎవరు స్థాపిస్తారు? ఎవరు మంత్రులు అవుతారు? పార్టీలు పిరాయించిన శ్రీ అయ్యపురెడ్డి శ్రీ భట్టం శ్రీరామమూర్తి? డాక్టర్ చెన్నారెడ్డి ప్రతిపక్షాల వారంతా కలిసి కాంగ్రెస్ కన్నా మేలైన విదేశీ విధానం ఇవ్వగలరనీ, ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయగలరనీ, కేంద్రంలోసుస్థిర ప్రభుత్వం ఏర్పాటు చేస్తారనీ హామీ ఇస్తారా? అని అయన ప్రశ్నించారు.

కాంగ్రెస్‌కు పటిష్టమైన నాయకుడు, నాయకత్వం ఉన్నాయి. కచ్చితమైన సిద్ధాంతాలు, విధానాలు ఉన్నాయి. గత అయిదేళ్ళలో కాంగ్రెస్ నాయకత్వంలో దేశం గణనీయమైన ప్రగతిని సాధించింది. దేశంలో 1980 లో 20 శాతం ఉన్న దారిద్ర్యరేఖను ఇప్పుడు 5 8 శాతానికి తగ్గించి ది. అంతేగాక, పారిశ్రామికంగా విప్లవకరమైన ప్రగతిని సాధించింది ఇవన్నీ ఓటర్లు గమనించాలని శ్రీ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

కడప లోక్ సభ నియోజక వర్గంలో రిగ్గింగ్ జరగ గలదని వచ్చిన వార్తల గూర్చి అడగగా, అక్కడి తెలుగు దేశం అభ్యర్థి ఓడిపోతాడని ఆ రీతిలో భయం పుట్టిందని, తనకు వీలు రిగ్గింగ్ చేయాలని అనుకొంటున్నారని, ప్రజలే దానిని అరికట్టాలని అయన అన్నారు.

ఆత్మహత్య ప్రయత్నం

హైదరాబాద్, డిసెంబర్ 17

రహమత్‌నగర్ బాణాక్రిందగల బోయిన్ పల్లి పోలీస్ అవుట్‌పోస్టు ప్రాంతంలో కావుపూనా, కలు విక్రయించుకుని జీవిస్తున్న శంకరయ్య అనే వ్యక్తి ఆత్మహత్య ప్రయత్నంలో వంటపై కిరోసిన్ కుమ్మరించుకున్నాడు. అయ్యాడు. ఆ ప్రయత్నంలో విపరీతమైన కాల్పుగాయాలతో బయటపడ్డ శంకరయ్యను గాంధీ హాస్పిటల్‌కు చేర్చారు.

ఆత్మహత్య ప్రయత్నం చేసిన శంకరయ్యపై పోలీసులు కేసు పెట్టారు.

శంకరయ్య తన బాగోగులలో బోయిన్ పల్లి అవుట్ పోలీస్ పోస్టులో స్వీపరుగా వున్న నారాయణ రెడ్డి అనే వ్యక్తి తనను పందరూపాయలు లంచం అడిగాడనీ, తాను అడడ్డు యివ్వననడంతో అధికారు (నారాయణ రెడ్డి) అంతకు ముందు యిచ్చిన అప్పుగా చెప్పింది యాగీ చేశాడనీ పోలీసులను తనయింటికి తెచ్చిగొడవ చేశాడని, అవమానం భరించలేక ఆత్మహత్య ప్రయత్నం చేశానని వివరించాడు.

పోలీసులు నారాయణరెడ్డి మీదకూడా కేసు నమోదు చేశారు.

ఇం. కాం. చీలిపోతుంది : ఫరూక్ జోస్యం

హైదరాబాద్, డిసెంబర్ 17

ఈ ఎన్నికల్లో శ్రీ రాజీవ్‌గాంధీ కొద్ది మెజారిటితో ప్రధాని అయినా, కాంగ్రెస్ (ఐ) చీలిపోతుందని కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ ఫరూక్ అబ్దుల్లా సోమవారం రాత్రి ఇక్కడ ఓలిబడులలో మాట్లాడుతూ జోస్యం చెప్పారు.

హిందువులతో సహోదర్యగ జీవించడం అలవరచుకోవాలని ఆయన ముస్లిములకు విజ్ఞప్తి చేశారు. తన కేవలం ముస్లిం నాయకుడిగా భావించుకోవడం లేదంటూ, గత 36 ఏళ్ళలో కాంగ్రెస్ మైనారిటీలకు చేసిందేమి లేదని అయన అన్నారు. కాశ్మీర్‌లో తమ పార్టీ గెలుస్తుందనే విశ్వాసాన్ని అయన వ్యక్తం చేశారు.

నగరిలో ఇం.కాం. టి.డి.పి ఘర్షణ : పోలీసం కాల్పులు

హైదరాబాద్, డిశంబర్ 17

చిత్తూరు జిల్లా నగరిలో బాంబులు పైన రాళ్లు, సోడా సీసాలు దుప్పుకుంటున్న ఇం. కాం. టి.డి.పి. కార్యకర్తలను చెదరగొట్టడానికి పోలీసులు అయిదు రౌండ్లు గాలిలోకి కాల్పులు జరిపారు.

మినిస్టరు డా. ప్రభాకరరెడ్డి ప్రసంగిస్తున్న ఇం కాం. ప్రచారసభలో వక్తలు టి.డి.పి.ని విమర్శించారు. ఆ పార్టీ కార్యకర్తలు సభపై రాళ్లు విసిరారు. అందులో గొడవ ప్రారంభమైంది.

ఉభయ వర్గాలవారితో పాటు కొందరు పోలీసులకు కూడా రాళ్ళదెబ్బలు తగిలాయి,

బుధవారంనాడు ఎం.జి. రామచంద్రన్ మూత్రపిండం మార్పిడి

న్యూయార్క్, డిసెంబర్ 17

తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. జి. రామచంద్రన్‌కు మూత్రపిండం మార్పిడి ఆపరేషన్‌కు బుధవారంనాడు జరుగుతుంది.

అయనకు మూత్రపిండం యివ్వనున్న సోదరుడు కుమార్తె శ్రీమతి లీలావతి మంగళవారంనాడు బ్రూక్లిన్ హాస్పిటల్‌లో చేరారు.

మార్చిలో ఎన్నికలకు అద్వానీ ఆక్షేపణ

న్యూఢిల్లీ, డిశంబరు 17

మార్చి లేక ఏప్రిల్‌లో 9 రాష్ట్రాలలో అసెంబ్లీ ఎన్నికలు జరుపాలని ఎన్నికల కమీషను చేసిన ప్రతిపాదనపట్ల బి.జె.పి. కార్యదర్శి శ్రీ అద్వానీ తీవ్ర అభ్యంతరం తెలిపారు. ఈ ప్రతిపాదన ఎన్నికల కమీషన్ దాన లేక ప్రభుత్వానిదా అని ఆయన ప్రశ్నించారు.

ఎన్నికలు జూన్ లోనే జరుగాలనీ, అదేసమయానికి ఎన్నికలు జరగటం తగదనీ ఆయన అన్నారు.

ఇం. కాం. మన విజయం : రాజీవ్ దీమా

ఐంకి (ఒరిస్సా), డిశంబరు 17:

లోక్‌సభ ఎన్నికలలో తమ పార్టీకి మంచి విజయావకాశాలు ఉన్నాయని ప్రధాని, కాంగ్రెస్ (ఐ) అధ్యక్షులు శ్రీ రాజీవ్ గాంధీ అన్నారు.

ఒరిస్సాలో యిక్కడి మొట్టమొదటి ఎన్నికల సభలో ప్రసంగించి అంగుల్‌కు విమానం ఎక్కిపోవడానికి ముందు విలేకరులు ప్రశ్నలకు సమాధానమిస్తూ ఎన్నికలలో తమ పార్టీ ఘనంగానే గెలుస్తుందని అయన అన్నారు.

ఇక్కడ, అంగుల్ సభలో ప్రసంగిస్తూ, దేశాన్ని బలహీన పరచేందుకు, అస్థిరం పాలు చేసేందుకు దేశంలో కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయని ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ ప్రజలను హెచ్చరించారు. విభిన్న శక్తులను అణచి, బలమైన, సుస్థిరమైన సమైక్య భారతాన్ని నిర్మించగలిగేది కాంగ్రెస్(ఐ) మాత్రమేనని, గనుక ప్రజలు తమ పార్టీకి వోట్లు వేసి అధికారం యివ్వాలని అయన విజ్ఞప్తి చేశారు.

దేశానికి సమస్యలను తెచ్చి పెడుతున్నందుకు ప్రతిపక్షాలను ప్రధాని తీవ్రంగా విమర్శించారు. పంజుపితమైన పాత్రకోసమే అవి అస్పాం ఒప్పందంలో విస్పష్టతలను మధ్యలో నిస్తున్నాయని, వాటిలో కొన్నిటి చేయలు మాటలు ప్రసంగంలో దేశప్రజలను దిగ్భ్రాంతుని అయన అన్నారు.

ప్రజలు జాతీయ సమస్యలను, శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని తమ ప్రతిభలను ఎన్నుకోవాలని ప్రాంతీయ లక్ష్యాన్ని, సంకుచితత్వాన్ని విడనాడాలని ప్రధాని విజ్ఞప్తి చేశారు.

గత 37 ఏండ్ల కాంగ్రెసు పాలనలో దేశం అన్ని రంగాలలో ఎంతో పురోగమించిందని, యింకా ఎన్నో చేయవలసి వుందని, దేశప్రగతి రేటును ఉధృతం చేయవలసి వుందని, యిందులకు కాంగ్రెస్ (ఐ) నాయకత్వంలోని పాలనపక్షం దని శ్రీ రాజీవ్ గాంధి అన్నారు.

కాంగ్రెస్(ఐ) అభ్యర్థియైన రక్షణశాఖ సహాయమంత్రి శ్రీ వి. పి. సింగ్‌దేవ్ ఒరిస్సా సత్వరాభివృద్ధికి చేసిన కృషిని ప్రధాని ప్రశంసించారు. రాష్ట్ర దేశాయన్ను కోసం అయన్ను ఎగిసి ఎన్నుకోవాలని ప్రధాని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

అంతకు ముందు ఒరిస్సా పర్యటనకు ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ తిరువేశ్వర్ రాగానే విమానాశ్రయంలో అయనకు గవర్నరు శ్రీ బి.ఎన్ పాండే, ముఖ్యమంత్రి శ్రీ జె.బి. పట్నాయక్, పి.సి.సి (ఐ) నాయకులు స్వాగతం పలికారు.

జనతా నాయకుడు ఇం. కాం. లో ప్రవేశం

పణజీ, డిశంబరు 17:

మహారాష్ట్ర జనతా పార్టీ సూత్రకార్యదర్శి శ్రీ తిలక్ అవంగా పలువురు కార్యకర్తలతో సహా పార్టీకి రాజీనామా ఇచ్చి ఇం కాం. లో చేరారు. అయన ఇ. కాం. అభ్యర్థి శ్రీ ప్రభాకర్ లోనాలేకర్ అను కూలంగా పణజీ నియోజక వర్గంలో ప్రచారం చేయగలరని తెలిసింది.

సింగూర్ ప్రాజెక్టు భూమి స్వాధీనంలో జాప్యం : ఖర్చు పెరిగే సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్ డిశంబరు 17:

సింగూరు ప్రాజెక్టు నిర్మాణానికి చెందిన భూమిని స్వాధీనం చేసికోవటంలో జరుగుతున్న తీవ్రమైన జాప్యం కారణంగా ప్రాజెక్టు నిర్మాణంకాలంలో పూర్తికాక పోవటమేకాక మరింగా ఖర్చు పెరిగే సూచనలు అగుపడుతున్నాయి.

హైదరాబాదు నీకిందరబాదు నగరాలకు అదనంగా నీరును సరఫరా చేయాలన్న ఉద్దేశ్యంతో సింగూరు ప్రాజెక్టును నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే, వరోజు 60-60 మిలియన్లగాలన్ల నీరు జంటనగరాలకు సరఫరా అవుతుంది.

సింగూరు ప్రాజెక్టు నిర్మాణానికి దాదాపు రూ 32 కోట్లు ఖర్చు అవుతుందని తొలి అంచనాలో పేర్కొన్న అదేవ పట్టికి అదిప్పుడు రూ42 కోట్లకు పెరిగింది. ఇందుకు కారణం ప్రాజెక్టునిర్మాణానికి అవసరమైనభూమిని స్వాధీనం చేసుకోవడంలో అవుతున్న అలస్యమేనని తెలిసింది

మంజీరా నదికి అడ్డంగా మెదక్ జిల్లాలోని అందోలు తాలూకా వద్ద సింగూరు గ్రామంలో ఈ ప్రాజెక్టు నిర్మాణం కొనసాగుతోంది. నిజాంసాగర్ రిజర్వాయర్‌కు దాదాపు 150 కి.మీ. దూరం ఎగువన ప్రాజెక్టును కడుతున్నారు

ఇది ఇలా ఉండగా ప్రాజెక్టు నిర్మాణం కొంతు 88450 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకోవాలి. కాగా ఇంతవరకు కేవలం 6400 ఎకరాలను మాత్రమే అధికారులు స్వాధీనం చేసికోగలిగారు. యీ ప్రాజెక్టు పూర్తయితే మెదక్ రాజాపేట, తూప్రాన్ తాలూకాలలో 20, నారాయణ ఖేడ్ తాలూకాలో 17, అందోలు తాలూకాలో 15, సదాశివపేట తాలూకాలో 11 గ్రామాలు ముంపుకు గురవుతాయి. ముంపుకు గురయ్యే ఈ 68 గ్రామాలలో 8114 కుటుంబాలు నష్టపోతాయి. అందులో వీటిలో 26 గ్రామాలు పూర్తిగానూ, తక్కిన గ్రామాలు పాక్షికంగాను ముంపుకు గురికాగలవని ప్రాజెక్టు అధికారి ఒకరు తెలిపారు.

